సాక్షి 24|7
మంచిర్యాల
ఆదివారం 7-1-2018



ఏఎన్‌ఎంలకు స్కూటీలు



- రూ.10వేల సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు
- షోరూంల ద్వారా రూ.3వేలు తగ్గింపు
- జిల్లావ్యాప్తంగా 171 మంది దరఖాస్తు
- సిబ్బందికి తీరనున్న రవాణా కష్టాలు

మంచిర్యాలటౌన్/హాజీపూర్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం 'రెక్కలు' పథకంలో ఏఎన్‌ఎంలకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలను అందించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంలో ఏఎన్‌ఎంలు కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. అయితే మారుమూల ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు సరిగా లేక ఏఎన్‌ఎంలు సమయానికి - మిగతా 2లో

విహారం.. ఆహ్లాదం

- గోదావరిలో బోటింగ్ ప్రారంభం
- రెండు పెద్ద బోట్లు ఏర్పాటు
- మరో స్పీడ్ బోట్

బోట్ పేరు	సామర్థ్యం	రూట్
పులోమావి	30 సీట్లు	కోటిలింగాల - లక్సెట్టిపేట తీరం
శాతకర్ణి	50 సీట్లు	రాయపట్నం బ్రిడ్జి - ఎల్లంపల్లి ప్రాజెక్టు
స్పీడ్‌బోట్	8సీట్లు	--

లక్సెట్టిపేట(మంచిర్యాల): గోదావరి నదిలోని ఎల్లంపల్లి బ్యాక్ వాటర్‌లో బోటింగ్ చేయాలన్న కల నెరవేరనుంది. శనివారం గోదావరి అవతలి తీరాన వెల్గటూర్ మండలం కోటిలింగాల వద్ద మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌లు రెండు బోట్లను ప్రారంభించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పులోమావి, శాతకర్ణి పేరిట రెండు బోట్లను ఏర్పాటు చేశారు. కోటిలింగాల నుంచి లక్సెట్టిపేట్ రేవును తాకుతూ పులోమావి బోట్‌ను, రాయపట్నం బ్రిడ్జి నుంచి ఎల్లంపల్లి జలాశయం - మిగతా 2లో



రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌ పోటీలకు ఎంపిక

మంచిర్యాలరూరల్‌(హాజీపూర్‌): దొనబండ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్‌ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 5న జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్స్‌ మహిళల ఫుట్‌బాల్‌ పోటీల్లో పాఠశాలకు చెందిన జి.శ్రావణి, టి.సోనియా, సీహెచ్‌.అనూషా, ఎన్‌. అఖి ల ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా రు. వీరు ఈ నెల 9 నుంచి 11వ వరకు నిజామాబా ద్‌ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. క్రీడాకారులను సర్పంచ్‌ జాడిత స్య ం, ఎంపీటీసీ బేతు రమాదేవి, జిల్లా క్రీడల అధి కారి శ్రీకాంత్‌రెడ్డి, స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌(ఎస్‌ జీఎఫ్‌) కార్యదర్శి రాజయ్య, జిల్లా ఫుట్‌బాల్‌ అసోసియేషన్‌ కార్యదర్శి రాఘునాథ్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం హన్మాండ్లు అభినందించా రు.

రేపటి నుంచి హ్యాండ్‌బాల్‌ పోటీలు

మంచిర్యాలస్పోర్ట్స్‌: స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 10 వరకు జనగాం జిల్లాలోని మినీ స్టేడియంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్‌ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్‌ జిల్లా కార్యదర్శి రేని రాజయ్య శనివారం తెలిపారు. అండర్‌– 17 విభాగంలో ఆదిలాబాద్‌ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన బాల, బాలికల జట్టు 8న ఉదయం స్టేడియంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఏఎన్‌ఎంలకు స్కూటీలు

▶మొదటిపేజీ తరువాయి

వెళ్లలేకపోతున్నారు. ఇక రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో రోగుల వద్దకు చేరుకునేలా ప్రభుత్వం ఈ వాహనాలను అందించనుంది.

171 దరఖాస్తులు..

జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, వాటి పరిధిలో 126 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. మొత్తం 250 మంది ఏఎన్‌ఎంలు పని చేస్తున్నారు. వీరిలో 98 మంది రెగ్యులర్‌ ఏఎన్‌ఎంలు కాగా, 108 మంది సెకండ్‌ ఏఎన్‌ఎంలు, మిగతావారు కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. వీరు రోజూ పీహెచ్‌సీల నుంచి సబ్‌ సెంటర్లకు, అక్కడి నుంచి గ్రామాలకు వెళ్లేందుకు రవాణా పరంగా ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం స్కూటీల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు జిల్లాలోని 171 మంది ఏఎన్‌ఎంలు స్కూటీల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుకు గడువు ముగిసినప్పటికీ మిగిలిన వారు ఆసక్తి చూపిస్తుండడంతో వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని కలెక్టర్‌కు పంపించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

రూ.13వేల వరకు సబ్సిడీ.. బ్యాంక్‌ లోన్‌

స్కూటీల కొనుగోలు కోసం ప్రభుత్వం ఏఎన్‌ఎంలకు నేరుగా రూ.10 వేల సబ్సిడీ అందించనుంది. అయితే కలెక్టర్‌ ఆర్‌వీ.కర్ణన్‌ ప్రభుత్వం అందించే రూ.10 వేల సబ్సిడీతో పాటు షోరూంల ద్వారా మరో రూ.3వేలు సబ్సిడీని ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. అటు ప్రభుత్వం, ఇటు షోరూంల ద్వారా సబ్సిడీ అందితే స్కూటీ ధరలో దాదాపుగా 40 శాతం మాఫీ అయ్యే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా ఏఎన్‌ఎంలకు స్కూటీలు ఇచ్చేందుకు సుజుకీ, యమహా, హీరో, హోండా, టీవీఎస్‌ కంపెనీలు ముందుకు రాగా, రుణ సౌకర్యం కల్పించేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. ఏఎన్‌ఎంలు వారికి నచ్చిన వాహనాన్ని బుక్‌ చేసుకోవచ్చు. సబ్సిడీ పోగా, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణానికి నెలవారీ కిస్తీలు చెల్లించాల్సి ఉంటుంది. వాహనం బుకింగ్‌ చేసుకునేందుకు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఐడీకార్డు, పాన్‌కార్డు, ఓటర్‌ ఐడీ, మూడు నెలల బ్యాంక్‌ స్టేట్‌మెంట్‌, పాస్‌బుక్‌ జిరాక్స్‌ కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలి.

మెరుగుపడనున్న వైద్యసేవలు

ప్రస్తుతం ఏఎన్‌ఎంలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆటోలు, బస్సులు మారుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతూ విధుల నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమయానికి వాహనాలకు అందుబాటులో లేక ఏఎన్‌ఎంలు పని చేయని సందర్భాలు సైతం ఉన్నాయి. ఇప్పుడు స్కూటీలు అందిస్తుండడంతో వారు సమయానికి గ్రామాలకు చేరుకుని వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు చిన్నారులతో పాటు బాలింతలు, గర్భిణులకు ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులను వెచ్చించి ఉచితంగా టీకాలను సరఫరా చేస్తోంది. అయితే ఈ టీకాలు నిర్ణీత గడువులోగా వేయకపోతే ఇటు ఆరోగ్యపరంగా అటు ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం కలుగుతోంది. ఇక మీదట అలాంటి ఇబ్బందులు తప్పుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

సేవలు మెరుగవుతాయి..



జిల్లాలో పనిచేస్తున్న ఒక్కో ఏఎన్‌ఎం మూడు నుంచి నాలుగు గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశ పెట్టే పథకాలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇంతకాలం ఏఎన్‌ఎంలు తమ పరిధిలోని గ్రామాలను తిరిగేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారమో లేదా ఆటోలనో ఆశ్రయించేవారు. స్కూటీలు అందించడం ద్వారా రవాణా సమస్యలు తీరనున్నాయి. సరైన సమయంలో గ్రామాలకు చేరుకుని వైద్యసేవలు అందిస్తారు.

– డాక్టర్‌ భీష్మ, డీఎంహెచ్‌వో

జందాపూర్‌ ఎక్స్‌రోడ్‌ వద్ద ఎండిపోయిన పత్తిచేనులో మేస్తున్న పశువులు, మేకలు



మేత కోసం గోస..

జిల్లాలో పశుగ్రాసం కొరత స్పష్టంగా కనిపిస్తోంది. పశువులు, మేకలకు మేత కరువైంది. గత్యంతరం లేక మూగజీవాలు ఎండిపోయిన పత్తి చేలను ఆశ్రయిస్తున్నాయి. అందులో వదిలేసిన కర్రలను ఇలా మేస్తున్నాయి. జందాపూర్‌ గ్రామ శివారులో కనిపించిన ఈ చిత్రం మేత కరువు పరిస్థితికి అద్దం పడుతోంది.

– సాక్షిఫొటోగ్రాఫర్‌, ఆదిలాబాద్‌

నేడు సాక్షి ముగ్గుల పోటీలు

వేదిక : సెవెన్‌హిల్స్‌ హైస్కూల్‌, ఫైర్‌స్టేషన్‌ దగ్గర, మంచిర్యాల
తేదీ : 7వ తేదీ ఆదివారం
సమయం : ఉదయం 10 నుంచి 11 గంటల వరకు



మంచిర్యాలటౌన్‌: ‘సాక్షి’ మీడియా గ్రూప్‌ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు పట్టణంలోని ఫైర్‌స్టేషన్‌ సమీపంలో గల సెవెన్‌హిల్స్‌ హైస్కూల్‌లో ఈ ముగ్గుల పోటీలు జరుగుతాయి. పోటీల్లో పాల్గొనే మహిళలు ఉదయం 9 గంటలకు వేదిక వద్ద పేర్లు నమోదు చేసుకోవాలి. ముగ్గులు వేసేందుకు అవసరమైన రంగులను ఎవరికి వారే తెచ్చుకోవాలి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు, 5 కన్సోలేషన్‌ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొనే అందరికీ బహుమతులు అందజేస్తారు. ఈ పోటీలకు మణికంఠ రియల్‌ ఎస్టేట్స్‌ డైరెక్టర్‌ దుర్గం అరుణ, తెలంగాణ నేతకాని హక్కుల పోరాట(చైతన్య) సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం అశోక్‌ స్పాన్సరర్లుగా వ్యవహరిస్తున్నారు. వివరాలకు 9010299065, 99516 02823 నంబర్లలో సంప్రదించాలి.

విహారం.. ఆహ్లాదం

▶మొదటిపేజీ తరువాయి

వరకు శాతకర్ణి బోట్‌ను నడిపించనున్నారు. పులోమావి 30 సీట్ల సామర్థ్యం, శాతకర్ణి 50 సీట్ల సామర్థ్యంతో నిత్యం గోదావరిలో విహరించనున్నాయి. వీటితో పాటు 8 సీట్ల సామర్థ్యం ఉన్న స్పీడ్‌బోట్‌ కూడా అందుబాటులో ఉంది. అయితే ప్రస్తుతం ఎల్లంపల్లి జలాశయం వరకు మత్స్యకారులు చేపల కోసం వలలు వేసుకుని ఉన్నారు. దీంతో కోటిలింగాల, లక్సెట్టిపేట మధ్య బోట్‌ నడిచేందుకు కొంత ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరు శాఖల అధికారులు ఓ కమిటీ ఏర్పాటు చేసి ఎల్లంపల్లి వరకు పడవను నడిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. పర్యాటకుల భద్రత కోసం గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడంతో పాటు ఎయిర్‌బ్యాగ్‌లు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.



బోట్ల ప్రారంభోత్సవం సందడి.. భారీగా హాజరైన జనం

ఆహ్లాదం.. ఆనందం..

ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌ వాటర్‌తో లక్సెట్టిపేట గోదావరినది తీరం పరిసరాలు స్థానికులకు ఆహ్లాదాన్నిస్తున్నాయి. ఎటు చూసినా నది నిండా నీరు నిలిచి ఉండడం, పచ్చని పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి. డ్యాం నుంచి బ్యాక్‌ వాటర్‌ లక్సెట్టిపేట, ధర్మపురి వరకు సుమారు 20 కిలోమీటర్ల పొడవుతో నీరు నిలిచి ఉంది. కరీంనగర్‌, జగిత్యాల మంచిర్యాల జిల్లాల సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ప్రాజెక్టు నీరు ఉపయోగకరంగా ఉంటూ పర్యాటకానికి ఊతమిస్తోంది. కాగా.. లక్సెట్టిపేట నుంచి కోటిలింగాలకు వెళ్లాలంటే అవతలి ఒడ్డుకు సుమారు కిలోమీటరు వరకు ఉంటుంది. రోడ్డు ద్వారా వెళ్లాలంటే రాయపట్నం మీదుగా సుమారు 20 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుంది. ప్రాజెక్టు నిర్మాణం జరగకముందు నిత్యం లక్సెట్టిపేట నుంచి కోటిలింగాల ఆలయానికి కాలినడకన వెళ్లేవారు.

కోటిలింగాల వద్ద విహంగ వీక్షణం..



బోట్‌ వద్ద యువతుల సెల్ఫీ



పే...ద్ద వాహనం

సోన్(నిర్మల్): సోన్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం 122 టైర్ల భారీ వాహనం రావడంతో ప్రజలు ఆసక్తిగా గమనించారు. ఈ వాహనం హైదరాబాద్ నుంచి నాగాపూర్‌కు పెద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకుని వెళ్తోంది. ఈ భారీ వాహనం నాగ్‌పూర్ చేరుకోవడానికి మరో రెండు రోజులు పడుతుందని వాహన డ్రైవర్ తెలిపాడు.

ప్రాణాలు కాపాడిన హెల్మెట్

దిలావర్‌పూర్(నిర్మల్): దిలావర్‌పూర్ గ్రామ సమీపంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు ద్విచక్రవాహనదారులు గాయపడ్డారు. మండలంలోని కదిలి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అడ్వ భూమన్న పాఠశాల అనంతరం తన భార్యతో కలిసి బైక్‌పై శుక్రవారం లోకేశ్వరంలోని బంధువుల ఇంటికి వెళ్లి రాత్రి వస్తుండగా దిలావర్‌పూర్ పాత బస్టాండ్ వద్ద ఆపిన డీసీఎం వాహనాన్ని ఢీకొనడంతో కింద పడిపోయాడు. హెల్మెట్ ఉండడంతో తలకు స్వల్పగాయం కాగా ఎడమకాలు విరిగింది. భూమన్నను పోలీసులు 108లో నిర్మల్ తరలించారు. అలాగే కుంటాలకు చెందిన గజేందర్ పనుల నిమిత్తం శనివారం ఉదయం తన స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంపై నిర్మల్ వస్తుండగా దిలావర్‌పూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో వాహనం అదుపుతప్పడంతో పక్కనే డివైడర్‌స్టోన్‌లను ఢీకొనడంతో తలకు,కాళ్లకు గాయాలయ్యాయి. హెల్మెట్ ఉండడంతో గాయాలతో బయటపడ్డాడు.



గాయపడ్డ ఉపాధ్యాయుడు అడ్వ భూమన్న

హాస్టల్ సరుకులు పట్టివేత

- అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న విద్యార్థులు
- మొగడ్‌దగడ్ ఆశ్రమ పాఠశాలలో ఘటన
- ఆందోళనకు దిగిన విద్యార్థులు
- హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్, తాత్కాలిక ఉద్యోగులపై వేటు

కౌటాల(సిర్పూర్): కౌటాల మండలంలోని మొగడ్‌దగడ్ గిరిజన ఆశ్రమ బాలుర వసతిగృహం నుంచి అక్రమంగా నిత్యావసర సరుకులు తరలిస్తుండగా అదే పాఠశాల విద్యార్థులు పట్టుకున్నారు. పాఠశాల స్టోర్ గది నుంచి మూడు క్వింటాళ్ల పెసర, కంది, శనగ పప్పులు, రెండు కార్టన్ల నూనెలను పక్కదారి పట్టించేందుకు శుక్రవారం అర్ధరాత్రి హాస్టల్ వార్డెన్ నాందేవ్ స్థానిక సిబ్బంది సహాయంతో సరుకులను పక్కదారి పట్టిస్తుండగా విద్యార్థులు పట్టుకున్నారు. విషయం ఎస్సై బి.అశోక్‌కు తెలియడంతో వెంటనే హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులకు సర్దిజెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణరావు సహకారంతోనే వార్డెన్ సరుకులు పక్కదారి పట్టిస్తున్నాడని విద్యార్థులు శనివారం ఉదయం ఆందోళనకు దిగారు. అక్రమాలకు పాల్పడుతున్న హెచ్‌ఎం, వార్డెన్‌లను అధికారులు సస్పెండ్ చేసే వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు పాఠశాల ఎదుట బైఠాయించారు. కౌటాల ఏఎస్సై హన్మాండ్లు హాస్టల్‌కు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కాని విద్యార్థులు ఆందోళన విరమించలేదు. విషయం తెలుసుకున్న డీటీడీవో కృష్ణానాయక్, కాగజ్‌నగర్ ఏటీడీఏ శ్రీనివాస్‌రెడ్డి, ఏటీడీఏ డైరెక్టర్ కుమురం మాంతయ్య వెంటనే ఆశ్రమ పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడి జరిగిన విషయం తెలుసుకున్నారు. విద్యార్థులు పట్టుకున్న సరుకులను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. దీనిపై అధికారులు పాఠశాలలో విచారణ చేపట్టారు. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డన్, స్థానిక సిబ్బందిని విచారించి వివరాలు సేకరించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు



విద్యార్థులు పట్టుకున్న సరుకులు

వార్డెన్ సస్పెన్షన్

హాస్టల్‌లోని వంట సరుకులను తన గదిలో నిల్వ ఉంచిన్నట్లు వార్డెన్ నాందేవ్ ఒప్పుకున్నారు. అనంతరం వార్డెన్ నాందేవ్, పాఠశాల హెచ్‌ఎం ఎం.కృష్ణరావు, అక్రమంగా సరుకులు నిల్వ ఉంచడానికి సహకరించిన తాత్కాలిక ఉద్యోగులను విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు ఆందోళన చేశారు. దీంతో అధికారుల వార్డెన్ నాందేవ్‌ను సస్పెండ్ చేశారు. అలాగే తాత్కాలిక ఉద్యోగులు సంతోష్, సంజీవ్‌లను వి. దుల నుంచి తొలగించారు. పాఠశాల హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాఠశాలలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదించి హెచ్‌ఎంపై తదుపరి చర్యలు తీసుకుంటామని డీటీడీవో, ఏటీడీఏలు తెలపడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉర్వత్ జీజాబాయి, ఎంపీటీసీ సభ్యులు కనాకే శీల, ఐటీడీఏ డైరెక్టర్ కుమురం మాంతయ్య, ఏఎస్సై హన్మండ్లు, నాయకులు తలండి దిలీప్, ఖాళీం పాష పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

కాసిపేట(బెల్లంపల్లి): మండలంలోని గురువాపూర్ గ్రామానికి చెందిన వివాహిత గెడం పద్మ(30) వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కాసిపేట ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. కడుపునొప్పి భరించలేక శుక్రవారం ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగింది. అక్కడ ఆడుకుంటున్న పిల్లలు చూసి అందరికీ సమాచారం ఇవ్వడంతో బంధువులు ఆటోలో కాసిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి మంచిర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త అచ్యుతరావు, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

చెరువులో పడి ఒకరు మృతి

భీమారం(చెన్నూర్): భీమారం మండలం నర్సింగాపూర్(బి) గ్రామానికి చెందిన గొల్లపల్లి బాపు 50 మతిస్థిమితం సక్రమంగా లేక చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై రాజిరెడ్డి తెలిపారు. బాపు గత కొద్ది రోజులుగా తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిన బాపు శనివారం ఉదయం స్థానిక చెరువులో శవమై కనిపించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కళాశాలకు వెళ్తూ తిరిగిరాని లోకాలకు..

- ఇంటి నుంచి బయలుదేరిన మరు నిమిషమే మృత్యుఒడికి..
- రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



సాయిక్రిష్ణ(ఫైల్)

రెబ్బెన(ఆసిఫాబాద్): కళాశాలకు వెళ్తున్న అమ్మా..అంటూ ఇంట్లో నుంచి బయలు దేరిన విద్యార్థిని మరు నిమిషమే మృత్యువు లారీ రూపంలో కబలించింది. అప్పటి వరకు నోరారా అమ్మా అని పిలిచిన కొడుకు క్షణంలోనే విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లి గుండెలవిసెలా రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది. శనివారం ఉదయం రెబ్బెన మండలంలోని దేవులగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవులగూడకు చెందిన అజ్మీర సాయిక్రిష్ణ (19) అనే విద్యార్థి దుర్మరణం చెందాడు. వివరాల్లో వెళితే దేవులగూడకు చెందిన అజ్మీర తుకారం, అనుషాబాయిల రెండో సంతానం అయిన అజ్మీర సాయిక్రిష్ణ ఎంఎల్‌టీ పూర్తి చేసి మంచిర్యాలలో అప్రెంటిస్ చేస్తున్నాడు. ప్రతీరోజు బైక్‌తో ఇంటి నుంచి బయలు దేరి ప్రధాన రోడ్డు పక్కన మామ లావుడ్య వినయ్‌కుమార్ హోటల్ వద్ద వాహనాన్ని ఉంచి కళాశాలకు వెళ్లేవాడు. శనివారం సైతం మంచిర్యాలకు వెళ్తున్నా అని ఇంట్లో చెప్పి దిచక్ర వాహనంపై వినయ్‌కుమార్ హోటల్‌కు బయలు దేరారు. సరిగ్గా అదే సమయంలో మంచిర్యాల వైపు నుంచి ఆసిఫాబాద్ వైపు వెళుతున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బైక్ ఆదుపు తప్పి బోల్తాపడటంతో సాయిక్రిష్ణపై నుంచి లారీ దూసుకుపోయింది. దీంతో తీవ్రగాయాలపాలైన సాయిక్రిష్ణ అక్కడిక్కడే మృతిచెందాడు. అప్పటి వరకు కళ్ల ముందే తిరిగిన కొడుకు ఒక్క నిమిషం వ్యవధిలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందటాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. మృతదేహంపై పడి కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి మామ వినయ్‌కుమార్ అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మల్లయ్య తెలిపారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మండలం లంబాడితండా గ్రామానికి చెందిన పేరం భూమయ్య (60) శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెండాడు. తాళ్ల గురిజాల ఎస్సై కిరణ్‌కుమార్ కథనం ప్రకారం..కూలీ పనులకు వెళ్లి భూమయ్య బెల్లంపల్లి నుంచి రాత్రి 7గంటల ప్రాంతంలో ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన సునార్కర్ శ్రీనివాస్ అతివేగంగా ఆటో నడుపుకుంటూ వచ్చి భూమయ్యను ఢీకొట్టాడు. దీంతో భూమయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని సదరు డ్రైవర్ బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రికి అదే ఆటోలో తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే భూమయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగి ఆశకార్యకర్త ఆత్మహత్య

కోటపల్లి(చెన్నూర్): మండలంలోని దేవులవాడ గ్రామానికి చెందిన సెగ్గం వెంకటమ్మ (31) శనివారం ఉదయం పురుగుల మందు సేవించి మృతి చెందింది. వెంకటమ్మ పురుగుల మందు సేవించిన విషయం చుట్టు పక్కల వారు గమనించగా భర్త చంద్రయ్యకు సమచారం అందించగా వెంటనే చంద్రయ్య ప్రైవేట్ వాహనంలో చెన్నూర్ ప్రభుత్వ అసుప్రతికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు ఆశకార్యకర్తగా విధులు నిర్వహిస్తుంటారు. మృతురాలు వెంకటమ్మకు ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు చెన్నూర్ ప్రభుత్వ అస్పత్రిలో హెడ్‌కానిస్టేబల్ నాగేశ్వర్‌రావు మృతదేహన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం
ఆదిలాబాద్ వాతావరణం
గరిష్టం కనిష్టం
30.4°/15.4°
30.2°/07.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–ఖాళీ లేవు
రూ.50 గదులు–ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు ..దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



ఆకట్టుకుంటున్న సైన్స్ ఎగ్జిబిషన్



విద్యార్థుల ప్రదర్శనకు మార్కులు వేస్తున్న జడ్జిలు



ప్రదర్శనలను తిలకిస్తున్న విద్యార్థులు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

మంచిర్యాలటౌన్: రైతులు వ్యవసాయ రంగంలో పంటల ఉత్పత్తులకు ఏ విధంగా కష్టపడుతున్నారో ప్రత్యక్షంగా విద్యార్థులకు అర్థమయ్యేలా చేసేందుకు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ రెండో రోజు ఆకట్టుకుంది. శనివారం ఉదయం నుంచి వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ చూసేందుకు ఉత్సాహం చూపించారు. రైతులకు ఉపయోగపడేలా రూపొందించిన ఈ ఎగ్జిబిట్‌లు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్, సొసైటీ ఫర్ అర్బన్, రూరల్ ఎన్‌లైట్‌మెంట్(స్యూర్) సంస్థతో కలిసి మూడు రోజుల సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం రెండో రోజుకు చేరింది. ఎగ్జిబిషన్‌లో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మురికినీరు శుద్ధి చేసి దానిని తిరిగి వినియోగించుకునే విధానం, వర్షపు నీటి నిల్వ, వర్మికంపోస్టు, బడ్జెట్ లేకుండా వ్యవసాయం, చెక్‌డ్యాంల నిర్మాణం, ఈ వేస్టేజ్, తడి, పొడి చెత్తను వినియోగంలోకి తీసుకురావడం వంటివి ఆకట్టుకున్నాయి.

మొదటి ఆదివాసీ గిరిజన ఎస్సైగా చంద్రభాన్‌కు పదోన్నతి



చంద్రభాన్‌కు పదోన్నతి చిహ్నం పెడుతున్న ఎస్పీ వారియర్

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలోనే మొదటి ఆదివాసీ గిరిజన ఎస్సైగా చంద్రభాన్ పదోన్నతి పొందారు. శనివారం జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ స్థానిక పోలీసు కార్యాలయంలో మెస్రం చంద్రభాన్‌కు పదోన్నతి ఉత్తర్వులు అందించి చిహ్నంతో సన్మానించారు. బజార్‌హత్నూర్ మండలం జాతర్ల గ్రామానికి చెందిన చంద్రభాన్ 1985లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం 1987లో కడెం మండలం ఆలంపల్లి శివారులోని దట్టమైన అడవుల్లో మావోయిస్టుల ఏరివేతకు ఔట్‌పోస్టులో విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 18న అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టు దళం పోలీసులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు ఎస్సైలు, ఒక హెడ్ కానిస్టేబుల్, ఏడుగురు కానిస్టేబుళ్లు అమరులయ్యారు. ఈ కూంబింగ్‌లో పాల్గొన్న చంద్రభాన్ మావోయిస్టులపై కాల్పులు జరుపుతూ వారితో పోరాడి 13 మంది పోలీసులను రక్షించారు. ఈ ఘటన అప్పట్లో సంచలనం కలిగించగా, అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ సందర్శించారు. మావోయిస్టులతో పోరాడిన చంద్రభాన్‌కు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించి, ప్రభుత్వం శౌర్యపథకం ప్రకటించింది. అనంతరం 2011లో ఏఎస్సైగా పదోన్నతి పొంది పలు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఉట్నూర్‌లో ఆదివాసీ గిరిజనుల సమస్యలపై ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ప్రత్యేక విధుల్లో కొనసాగుతున్న ఆయనకు ప్రభుత్వం ఎస్సైగా పదోన్నతి కల్పించింది. పదోన్నతులు ఉత్తర్వులు అందించిన ఎస్పీ.. చంద్రభాన్‌ను డీఎస్‌బీకి బదిలీ చేశారు. ఆదివాసీ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ విశ్వప్రసాద్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ఎస్సై అన్వర్ ఉల్‌హక్, సీసీ దుర్గం శ్రీనివాస్ ఉన్నారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

Public Demond

దుమ్ము లేవకుండా చూడాలి



మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణం, బైపాస్ రోడ్లపై దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలి. పట్టణంలో రోడ్లపై వెళ్లాలంటే దుమ్ముతో నరకం కనిపిస్తోంది. బైపాస్ రోడ్డులో కొద్ది రోజుల క్రితం ఉదయం వాకింగ్ చేయాడానికి అనుకూలంగా ఉండేది. ఈ మధ్యకాలంలో రోడ్లపై దుమ్ము విపరీతంగా లేస్తుంది. పైగా పక్కనే నివాస గృహాలున్నాయి. ఇండ్లల్లోకి దుమ్ము చేరు తుంది. మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలి.

– చుంచు రమేశ్, మంచిర్యాల

సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



పట్టణంలోని లక్ష్మీ టాకీస్, వెంకటేశ్వర టాకీస్, ఐబీ చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. రోడ్డు ప్రమదాలు అధికంగా జరుగుతు న్నాయి. సిగ్నల్స్ లేక పోవడంతోనే వాహ నాలు ఇష్టారీతిన వెళుతున్నాయి. సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే ప్రమదాలు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రధానంగా మూడు చౌరస్తాల్లో విఫరీతంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది.

– చంద్రశేఖర్, మంచిర్యాల

చెత్త తొలంగించడం లేదు



పట్టణంలోని మార్కెట్ ఏరియాలో చెత్త తొలగించడం లేదు. రెండు మూడు రోజులకోసారి మున్సిపల్ అధికారులు చెత్తను తొలగిస్తున్నారు. దీంతో దుర్వాసన వచ్చి, దోమలు తయారవుతున్నాయి. డ్రెయినేజీల్లో పూడిక కూడా సరిగా తీయడం లేదు. ఎవరికీ చెప్పినా పట్టించుకోవడం లేదు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

– గంగాధర్, మంచిర్యాల

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ) 9010204423, మంచిర్యాల సిటీ 9603505050, మంచిర్యాల క్రైం 9704646937
మంచిర్యాల అర్బన్ 9866342353, మంచిర్యాల అగ్రికల్చర్ 9985600781, హాజీపూర్ 9849248188,
శ్రీరాంపూర్ 9030777044, నస్పూర్ 9177778751, లక్షెట్టిపేట 9849954456,
దండేపల్లి 9963306884, జన్నారం 9492132722

హోం ఫుడ్స్

యమా టేస్టీ..

పట్టణంలో వెలిసిన దుకాణాలు

పిండి వంటలు ప్రత్యేకం

పండుగలకనుగుణంగా తయారీ


అందుబాటు ధరలో ఇంటి రుచులు

మంచిర్యాలఅర్బన్: హోం ఫుడ్స్..తీరిక లేని జీవనం లో ప్రత్యేకమైన వంటకాలు చేసుకోలేని వారికి చక్కని ప్రత్యామ్నాయం. ఇంటి రుచులతో నోరూ రించే పదార్థాలు ఇక్కడ దొరుకుతున్నాయి. మన మంచిర్యాల పట్టణంలోనూ హోం ఫుడ్ దుకాణాలు అందుబాటులోకి వచ్చాయి. గత కొద్ది కాలంగా వీటికి విఫరీతమైన డిమాండ్ పెరిగింది. పండుగను బట్టి వివిధ రకాలైన పిండి పదార్థాలు అందుబాటులో ఉంచుతూ ప్రత్యేకతను కనబర్చు తున్నాయి.

రానున్న సంక్రాంతి పండుగకి కరకరలాడే సకినాలు, కమ్మని గారెలు, పూసలు అంటే ప్రతి ఒక్కరికీ ఇష్టమే. కానీ పట్టణాల్లో తీరిక లేని సమయం గడిపే వారికి ఇంట్లో చేసుకోవడం కష్టమే. అలాంటి వారి కోసమే వెలిసినవి హోం ఫుడ్ దుకాణాలు. చక్కగా ఏ మిఠాయి దుకాణమో లేదా హోంఫుడ్ దుకాణానికో వెళితే సరి. తాజాగా నోరూ రించే పిండి పదార్థాలు లభ్యమవుతున్నాయి. చాలా మంది గృహిణులు రకరకాల పిండి పదార్థాలు చేయలేక, చేయడం రాక హోం ఫుడ్స్‌ని ఆశ్రయిస్తున్నారు.



హోంఫుడ్ దుకాణంలో వివిధ పిండి పదార్థాలు



ప్యాకింగ్ చేసిన హోంఫుడ్ మురుకులు

ప్యాకింగ్ చేసిన ...

ధరలు ఇవిగో.. (కిలోకు)

సకినాలు	రూ.200– 240 వరకు
అరిసెలు	రూ.300– 340 వరకు
గారెలు	రూ.200– 240
మురుకులు	రూ.200– 240
కారపూస	రూ.240 వరకు
నేతి అరిసెలు	రూ.400

ప్రత్యేక వంటవాళ్లు..

కొందరు స్వీట్ హౌజ్ సెంటర్ల వారు గోదాంలలో వీటిని బారి ఎత్తున తయారు చేస్తున్నారు. కొందరు మహిళలు ఇంటివద్ద దీనిని చిన్నపాటి వ్యాపారంగా మార్చుకుని హోంఫుడ్ సెంటర్లకు ఇస్తున్నారు. పట్టణం లోని రెడ్డికాలనీ, జన్మభూమి నగర్, చింత పండు వాడలో మహిళలు ఇంట్లోనే సకి నాలు, ఇతర పిండిపదార్థాలు రుచులతో తయారు చేస్తున్నారు. ఇక్కడి నుంచి దేశ, విదేశాలకు కూడా పంపించడం విశేషం.



మంచిర్యాలలో..

వైష్ణవి స్వీట్‌హౌజ్, గజానంద్, తేజా స్వీటు హౌజ్‌తో పాటు నిగమా సూపర్ మార్కెట్ నిర్వాహకులు సొంతంగా సకినాలు తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. మహ లక్ష్మీ సూపర్ మార్కెట్, ఎంఎం సూపర్ మార్కెట్ మరికొన్ని చోట్ల సకినాలు, అరిసె లు, గారెలు, కార పూసలు, మురుకులు విరివిరిగా లభిస్తున్నాయి. ఆర్డర్ ఇస్తే చాలు ఎన్ని కిలోలైనా తయారు చేసి ఇస్తున్నారు.

కొత్త బండి..

బండి పేరు	:కేయూవీ100(ఎన్ఎక్స్‌టీ)
కంపనీ	: మహీంద్ర అండ్ మహీంద్ర
మైలేజీ	: 25.04 కిలోమీటర్/లీటర్
ఇంజిన్ సామార్థ్యం	: 1200సీసీ
ధర	: రూ.5,42,000 నుంచి ప్రారంభం

ప్రత్యేకతలు : 5 లేదా 6 సీట్లు, 7 ఇంచెస్ టచ్‌స్క్రీన్, జీపీఆర్ఎస్ నావిగేషన్, మైక్రో హైబ్రిటెక్ నాలెడ్జి, పవర్ అండ్ ఎకో మోర్, ఏబీఎస్ అండ్ విత్ ఈబీఏ ఎయిర్ బ్యాగ్స్, ట్యూబ్‌లెస్ టైర్స్, అల్లాయ్ వీల్స్, 7రంగుల్లో లభ్యం అవుతుంది.

– గెల్లు నర్సయ్య, 'సాక్షి' ఫొటోగ్రాఫర్, మంచిర్యాల



ప్రయోగం కావాలి.. ఫలవంతం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వ్యవ సాయ రంగంలో పంటల ఉత్ప త్తుల తీరుపై ప్రదర్శనలు ఇచ్చారు. వర్మికంపోస్టుపై ఓ పాఠశాల విద్యా ర్థులు ప్రదర్శన ఇవ్వగా, తోటి విద్యార్థులు ఆసక్తిగా పరిశీలిం చారు. ప్రయోగ తీరుతెన్నులు అడిగి తెలుసుకున్నారు. ఈ దృశ్యా న్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.



ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

అసాంఘిక కార్యకలాపాలపై ఏసీపీ నజర్

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలో అసాంఘిక కార్యకలాపాలపై ఏసీపీ గౌస్‌బాబా ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం పట్టణంలోని జన్మభూమి నగర్ సమీపంలోని రాముని చెరువు పార్కు, హైటెక్ సిటీ కాలనీ శివారులోని బహిరంగ ప్రదేశాలను పరిశీలించారు. రాముని పార్క్‌లో కొంత మంది యువకులు కాలక్షేపం చేస్తుంటే వారిని మందలించారు. అనంతరం సమస్యలపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను ఏసీపీ దృష్టికి తీసుకెళ్లారు. రాముని చెరువులో పోకిరీల ఆగడాలు పెరిగిపోయాయని, రాత్రిళ్ల కొంత మంది మద్యం సేవిస్తున్నారని, హైటెక్ సిటీ క్లబ్ సమీపంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం, సిగరేట్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జన్మభూమినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏసీపీని సన్మానించారు. ఇందులో షీ టీం ఎస్సై సుమనారెడ్డి, జన్మభూమినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, కార్యదర్శి మొగిలి, తొగరి సుధాకర్, తిరుపతి, అత్తి సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌రావుకు పతకాల పంట

- భర్త దారిలోనే భార్య శకుంతల
- వెటరన్ క్రీడల్లో దంపతుల ప్రతిభ

ఆసిఫాబాద్: మండలంలోని బూర్గుడకు చెందిన వెటరన్ క్రీడాకారుడు వైరాగడే ఆనందర్‌రావు రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభకనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ నెల 4,5 తేదీల్లో రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాకూర్ స్టేడియంలో నిర్వహించిన 4వ తెలంగాణ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్–2018 పోటీల్లో పది కిలోమీటర్ల రన్నింగ్‌లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం అందుకున్నారు. అలాగే 5 కిలోమీటర్ల రన్నింగ్‌లో 3వ స్థానంలో నిలిచాడు. గతనెల 29, 30 తేదీల్లో బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ ఆఫ్ తెలంగాణ పోటీల్లో ఆనంద్‌రావు 10 వేల మీటర్లు, 1500 మీటర్లు, 800 మీటర్ల రన్నింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఆనంద్‌రావు భార్య శకుంతల సైతం 5 కిలోమీటర్ల వాకింగ్‌లో ప్రథమ, 200 మీటర్ల పరుగులో ప్రథమ, 4 X100 మీటర్ల రిలే రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలవడం విశేషం. ఆనంద్‌రావు, శకుంతల దంపతులిద్దరూ పతకాలు సాధించడంపై గ్రామస్తులు అభినందించారు.



పతకాలు, ప్రశంసాపత్రాలతో ఆనంద్‌రావు



పల్లె చిత్రం.. పదిలం

నెన్నెల(బెల్లంపల్లి): పట్టణ ప్రజల కంటే పల్లె ప్రజల జీవన స్థితిగతులు విభిన్నంగా ఉంటాయి. సామాన్య జీవితాన్ని గడిపే పల్లె ప్రజలు సాదా సీదాగా ఉంటారు. ఎక్కువగా వ్యవసాయాధారిత కుటుంబాలే కావడంతో జీవనోపాధి కోసం నిత్యం ఏదో ఒక పనిలో బిజీగా ఉంటారు. సాధారణంగా పట్టణాల్లో నాలుగు చక్రాల బండ్లపై కూరగాయలు విక్రయిస్తే పల్లెల్లో మాత్రం నెత్తి మీద బుట్టలు పెట్టుకొని వీధుల గుండా వెళ్తూ నేలపై కూర్చొని వీటిని విక్రయిస్తుంటారు. ఉదయం లేచింది మొదలు బతుకు బండికి తోపులాట జరుగుతూనే ఉంటుంది. అందులోనే కూరగాయల ధర మార్కెట్ కంటే చాలా తక్కువ. తాజా కూరగాయలు ఓ బుట్టలో పెట్టుకొని నేలపై తూకం చేస్తుండగా కొనుగోలు చేసేందుకు వచ్చిన మహిళ వద్ద ఎలాంటి సంచి లేకపోవడంతో చీరకొంగులో టమాటలు వేసుకుంది. మండల కేంద్రంలో కనిపించిన ఈ దృశ్యాన్ని సాక్షి కెమెరాలో బంధించింది.

క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత





పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

- ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్
- అంతర్‌జిల్లాల సెపక్‌తక్రా పోటీలు ప్రారంభం

ఖేల్

శ్రీరాంపూర్(మంచిర్యాల): క్రీడాకారులకు ప్రభుత్వం చేయూతనందిస్తూ ముందుకు నడిచేలా ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్ తెలిపారు. శనివారం నస్పూర్ కాలనీలోని సేవా భవన్ వద్ద తెలంగాణ నాలుగో అంతర్‌జిల్లాల సెపక్‌తక్రా పోటీలు మొదలయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ పురాణం సతీశ్ ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు, మహిళ జట్లు ఇందులో పాల్గొన్నాయి. సుమారు 120 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రతీ ఏటా బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయిస్తున్నామన్నారు.

సింగరేణి ప్రోత్సాహం..

మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి సింగరేణి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సింగరేణితోనే నేడు ఈ ప్రాంతంలో క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. అనంతరం సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్కే.ప్రేంరాజ్ మాట్లాడుతూ సెపక్‌తక్రా క్రీడకు రోజురోజుకూ ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రేంరాజ్‌తో పాటు టోర్నమెంట్ వైస్ చైర్మన్ ఆర్ నారాయణరెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బేర సత్యనారాయణ, తాండూర్ జెడ్పీటీసీ సురేశ్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వంగ తిరుపతి, ఎస్‌వోటూజీఎం పీవీ సత్యనారాయణ, టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, సెపక్‌తక్రా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ నాయకులు జగన్నాథం, విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ నాయకులు రాఘునాథరెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు బండి రమేశ్, కానుగంటి చంద్రయ్య, టీఆర్‌ఎస్‌కు చెందిన ఆర్ వెంకటేశ్వర్‌రావు, నిర్వాహకులు భాస్కర్, గోపాల్, సీహెచ్ అశోక్, ఈశ్వరాచారి పాల్గొన్నారు.

18 నుంచి దూర విద్య ప్రాక్టికల్స్

ఆదిలాబాద్‌టౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఎస్సీ మొదటి సంవత్సరం ప్రాక్టికల్స్ తరగతులు ఈనెల 18 నుంచి 30వరకు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్, బాటనీ ప్రాక్టికల్స్ ఈనెల 18 నుంచి 21 వరకు, కెమిస్ట్రీ తరగతులు 22 నుంచి 25 వరకు, జువాలజి, గణితం తరగతులు 27 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ తరగతులు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతాయని తెలిపారు. ఆదిలాబాద్ కళాశాలలో సిర్పూర్ కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, రెబ్బెన, మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్, భైంసా విద్యార్థులకు తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 08732–221016 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నిర్మల్: 'ఏ దేశమేగినా.. ఎందు కాలిడినా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవమును..' అన్న పాటను అణువణువునా నింపుకుని వెళ్లారు. పరాయిగడ్డపై అడుగుపెట్టిన తర్వాత తల్లి భారతికి ఇచ్చిన మాటను మరువలేదు. విదేశీయ మోజు ఎంతున్నా.. స్వదేశీ సంస్కృతిని వీడటం లేదు. అమ్మకు వేల మైళ్ల దూరంలో ఉంటున్నా.. కమ్మనైన అమ్మదనాన్ని ప్రతిక్షణం తలచుకుంటూనే ఉన్నారు. 'మనుషులుగానే మేం ఇక్కడున్నాం.. మా మనసంతా అక్కడే ఉంది..' అని చెబుతుంటే వాళ్ల గొంతుల్లో ఈ మట్టిపై ఉన్న మమకారం వినిపిస్తోంది. ఎప్పుడో తరాల కిందటి నుంచే ఉపాధి కోసం.. ఉద్యోగం కోసం రెక్కలు కట్టుకుని సప్తసముద్రాలు దాటుకుంటూ విదేశాలకు వెళ్తున్న మనోళ్లు.. ఈ ప్రపంచం నలుదిశలా ఉన్నారు. ఏ దేశానికి వెళ్లినా.. ఎక్కడ ఉంటున్నా.. మనదైన సంస్కృతీ వారసత్వాన్ని వదలడం లేదు. వాళ్లు పాటిస్తూ.. విలువలను ఆచరిస్తూ.. తమ ముందు తరాలకూ అందిస్తున్నారు. అక్కడే పుట్టి.. అక్కడే పెరిగిన పిల్లలు ఆంగ్లాన్ని అనర్గళంగా మాట్లాడుతూనే.. కమ్మనైన అమ్మభాషలో అలవోకగా పలుకరిస్తున్నారు. అక్కడ చేసేది సాఫ్ట్‌వేర్ నౌకరీలైనా.. పాతకాలం పద్ధతులను ఇంకా పాటిస్తున్నారు. తామున్న రంగంలో.. తాముంటున్న ప్రాంతంలో భారతీయతను చాటుతున్నారు. 'ప్రవాసీ దివస్'ను పురస్కరించుకుని ప్రత్యేక కథనం.

ఏ దేశమేగినా..

ఏ రంగంలో అడుగుపెట్టినా..
విదేశాల్లో మనోళ్లదే పైచేయి..
భారతీయతను కాపాడుకుంటూ..
పిల్లలకు 'మాతృ'ప్రేమను అందిస్తూ..
పరాయిగడ్డపై పట్టు నిలుపుకుంటున్నారు



9న ప్రవాస భారతీయ దినోత్సవం

పేరుకే విదేశం.. అంతా మనదే..

1947కి ముందు ప్రపంచ దేశాలు మన వైపు చూశాయి. వ్యాపారం పేరుతో వచ్చి దేశ సొత్తును దోచుకెళ్లాయి. ఏళ్ల పాటు మనల్ని బానిసలుగా పాలించిన విషయమూ తెలిసిందే. కానీ ఇప్పుడు భారతీయులు మన దేశంలో లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని అగ్రరాజ్యం అమెరికాలోని కొన్ని వర్గాలు నినదిస్తున్నాయి. ఈ విషయంలో అక్కడి అధ్యక్షుడి తీరునే చాలామంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. అంటే అంతగా అమెరికాలో మన వాళ్లు స్థానం సంపాదించుకున్నారు. మైక్రోసాఫ్ట్‌కు సత్యనాదెళ్ల, పెప్సీ–కోకు ఇంద్రానూయి, గూగుల్‌కు సుందర్‌పిచాయ్ సారథ్యం వహిస్తున్నారు. ఇలాంటి మేటి కంపెనీలు కాకుండా విదేశాల్లోని చిన్న చిన్న వందల వేల సంస్థలకు మనవాళ్లే మార్గదర్శకులుగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయా దేశాల అభివృద్ధిలో.. అక్కడి వారికి ఉపాధి కల్పించడంలో మనవాళ్లు భాగస్వాములవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచీ విదేశాల్లో వందల సంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇతర రంగాల్లో సేవలందిస్తున్న వారు ఉన్నారు.

సంస్కృతిని కాపాడుకుంటూ..

మనం మరిచిపోతున్న పండుగలను విదేశాల్లో ఉంటున్న మనోళ్లు గుర్తుచేసే పరిస్థితి వస్తోంది. అంటే అక్కడ ఉంటున్న వాళ్లు అంత పక్కాగా పండుగలు, ఆచారాలను ఆచరిస్తున్నారు. దసరా, దీపావళి, సంక్రాంతి, హోలీ, రక్షాబంధన్.. తదితర పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు. దుబాయ్ వంటి నిబంధనలు ఉండే దేశంలోనూ జిల్లావాసులు దసరా ప్రశాంతంగా జరుపుకుంటున్నారు. అమెరికాలో దీపావళి పర్వదినాన్ని దేశంలోని వివిధ రాష్ట్రాల వారితో కలిసి జిల్లావాసులు సంబురంగా చేసుకుంటున్నారు. దక్షిణాఫ్రికా వంటి దేశంలో సంప్రదాయబద్ధంగా గణేశ్ నవరాత్రులు, నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఇక ఆస్ట్రేలియా ఖండంలో ఉండే మనవాళ్లు ప్రతినిత్యం శివలింగానికి అభిషేక పూజలు చేస్తున్నారు. అమెరికాలో ఇటీవల ఆలయాల సంఖ్య పెరిగిపోతోంది. ఇలా ఎంతోమంది ఆదిలాబాద్ వాసులు ఆయా దేశాల్లో స్థిరపడ్డారు. వారంతా భారతీయతను ప్రపంచానికి చాటే వారధులుగా నిలుస్తున్నారు.

దుబాయ్‌లో దీపావళి వేడుకలు జరుపుకుంటున్న ఖానాపూర్ మండలవాసులు



అత్యధికంగా ఆ దేశాల్లోనే..

భారతదేశం నుంచి ప్రపంచంలోని 208 దేశాలలో మొత్తం 1,33,27,438 మంది ప్రవాస భారతీయులు ఉన్నారు. వీరు కాకుండా స్వల్పకాలికంగా విదేశాల్లో ఉంటున్న వారు 3కోట్ల 12లక్షలకు పైగా ఉన్నారు. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 20 నుంచి 25 వేల మధ్య ప్రవాస భారతీయులు ఉన్నట్లు అంచనా. ఇందులో అత్యధికులు నిర్మల్ జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వలస పోయినవాళ్లే ఉన్నారు. వీరి సంఖ్య దాదాపు 10వేల వరకు ఉంటుందని అంచనా. అధిక సంఖ్యలో భారతీయులు ఉన్న దేశాలు.. వారి సంఖ్య..

దేశం	ప్రవాస భారతీయులు
సౌదీఅరేబియా	32,53,901
అమెరికా	12,80,000
కువైట్	9,17,970
ఒమన్	7,83,040
ఖతర్	6,97,000
నేపాల్	6,00,000
సింగపూర్	3,50,000
బ్రిటన్	3,25,000
బహ్రెయిన్	3,12,918
ఆస్ట్రేలియా	2,41,000
కెనడా	1,84,320
ఇటలీ	1,72,301
ఫిలిప్పిన్స్	1,05,000
మలేషియా	2,25,000

ఇండియాలో ఉన్నట్లే ఉంటాం..



పేరుకు అమెరికాలో ఉంటున్నా.. ధ్యాసంతా ఇంటిపైనే ఉంటుంది. ఇటీవలే నిర్మల్‌లో మూడు నెలలు ఉండి వచ్చాను. పిల్లలకు సంబంధించిన శుభాకార్యాలన్నీ అక్కడే చేస్తుంటాను. ఇక ఇంటికి వస్తే ఇండియాలో ఉన్నట్లే ఉంటాం. మేము, మా పిల్లలు అంతా తెలంగాణ యాసలోనే మాట్లాడుకుంటాం. ఇక్కడ పండుగలను చుట్టుపక్కల ఉండే తెలుగువాళ్లు, ఉత్తర భారతీయులతో కలిసి జరుపుకుంటాం. ఏ పండుగనూ మిస్ కానివ్వకుండా చేసుకుంటాం. వీలు దొరికినప్పుడల్లా ఆలయాలకు వెళ్తొస్తుంటాం.

– బ్రహ్మరౌత్ సునీల్‌వర్మ, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూఎస్ఏ

అమ్మానాన్నలు ఆశ్చర్యపోయారు..



పదమూడేళ్లుగా ఆస్ట్రేలియాలో ఉంటున్నాను. ఇక్కడి బర్నీ స్టేట్‌లో సూపర్‌మార్కెట్, పెట్రోల్‌బంక్ బిజినెస్‌లు ఉన్నాయి. భార్య కృష్ణ, కవల పిల్లలు దివి, ధన అందరం ప్రతీవారం ఇక్కడి శివాలయానికి వెళ్తుంటాం. అభిషేకాలు, పూజలు ఇండియాలో చేసినట్లే ఇక్కడ కూడా చేస్తుంటాం. ఇంట్లో అన్ని పండుగలనూ జరుపుకుంటాం. తెలుగువాళ్లందరూ కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. అమ్మానాన్నలు సుమతి, సత్యనారాయణ ఇక్కడా మన పద్ధతులు ఆచరించడం చూసి ఆశ్చర్యపోయారు.

– నరాల రుక్మకేతన్, బిజినెస్‌మేన్, ఆస్ట్రేలియా

విదేశంలో ఉన్నా స్వదేశంపై మమకారం.. ఉన్న ఊరిపై ప్రేమానురాగం.. సేవ చేయాలనే సంకల్పం.. ఇవన్నీ సమాజమంతా తన కుటుంబమేనని ముందుకు నడిపించాయి.. విదేశాల్లో ఉంటూ కన్న ఊరిపై మమకారంతో ఉన్నంతలో సేవ చేద్దామనే ఆలోచనలకు ప్రాణం పోశాయి.. కొందరు ఫౌండేషన్లు ఏర్పాటు చేయగా మరికొందరు కుటుంబ సభ్యుల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏదైతేనేం వారి సంకల్పం పేదల మోముల్లో కాంతులు నింపుతోంది.. విద్యా కుసుమాలను వికసింపజేస్తోంది.. స్వగ్రామాన్ని అభివృద్ధి దిశగా నిడిపిస్తోంది.. ఈ నెల 9న ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా మాతృభూమికి సేవ చేస్తున్న ఎన్ఆర్ఐలపై ప్రత్యేక కథనం..

మాతృభూమిపై మమకారం..



• ఫౌండేషన్ల ద్వారా సేవలు.. • ఆదర్శంగా నిలుస్తున్న ఎన్నారైలు • 9న ప్రవాస భారతీయ దినోత్సవం

పేద విద్యార్థులకు 'దిక్సూచి'

జన్నారం(ఖానాపూర్): జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన భూముల రాంచందర్, శ్యామల దంపతుల కుమారుడు రంజిత్‌కుమార్. కిష్టాపూర్‌లోనే ప్రాథమిక విద్యను అభ్యసించి, జన్నారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. డిగ్రీ విద్యను పూర్తి చేసిన అనంతరం ఏడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని వాషింగ్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. అయితే తాను పుట్టిగ గడ్డకు ఏదైనా చేయాలనే సంకల్పంతో 2015 జనవరి 15న స్నేహితుల సహాయంతో 'దిక్సూచి ఫౌండేషన్' ఏర్పాటు చేశారు. ఇందులో తన స్నేహితులు నర్సింహులు, మారుతిరాజ్, జక్కు రమేశ్, వేణుగోపాల్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

ల్యాప్‌ట్యాప్, ప్రొజెక్టర్లు అందజేత..

ఫౌండేషన్ ప్రారంభించిన అనంతరం మొదటగా కిష్టాపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ప్రొజెక్టర్‌ను అందజేశారు. కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్, సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన పరికరాలు, రూ.30వేల విలువైన పుస్తకాలతో లైబ్రరీని ప్రారంభించారు. కలమడుగు ఉన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్, ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్‌తో పాటు రెండు గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. చింతగూడ ఉన్నత పాఠశాలకు ప్రొజెక్టర్, రోటిగూడ గీతనగర్ పాఠశాలకు ల్యాప్‌టాప్‌తో పాటు లైబ్రరీ ఏర్పాటు చేశారు. రోటిగూడ హైస్కూల్‌కు లైబ్రరీ, పొన్కల్ ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్, లైబ్రరీ పుస్తకాలతో పాటు టూత్‌బ్రష్‌లు, పేస్టులను అందజేశారు.

ఉపాధ్యాయులకు శిక్షణ..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్ల బోధన చేయాలనే ఉద్దేశంతో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ ఇప్పించారు. అమెరికా నుంచి నేరుగా ప్రొజెక్టర్ సహాయంతో అక్కడి వారితో ఇంగ్లిష్‌లో శిక్షణ ఇప్పించాడు. ప్రతీవారం వారికి భాషపై ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. జన్నారంకు చెందిన కేఏ నర్సింహులు, మారుతిరాజ్, రమేశ్, రజాక్, వేణుగోపాల్, తదితరుల సహాయంతో ఆయన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



ప్రొజెక్టర్ అందజేస్తున్న రంజిత్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు

విద్యార్థులకు సహకరించాలనే..



మా మండల పరిధిలోని విద్యార్థులకు సహకరించాలనే ఉద్దేశంతో 1989–90 బ్యాచ్‌కు చెందిన నా స్నేహితులతో కలిసి దిక్సూచి ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నాను. మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాను.

– రంజిత్‌కుమార్, అమెరికా

ఏటా స్టడీ మెటీరియల్ అందజేత



ఆదిత్య తండ్రి సిద్ధిరాం, ఎంఈవో మోహన్‌రావు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

కుంటాల(ముథోల్): కుంటాలకు చెందిన మానాజిగారి సిద్ధిరాం, సునిత దంపతుల పెద్ద కుమారుడు ఆదిత్య. కాలిఫోర్నియాలోని షాండియాగో పట్టణంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ప్రతీ సంవత్సరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌తో పాటు పెన్నులు, పలకలు, పాఠ్యపుస్తకాలను అందజేసి మానవత్వం చాటుతున్నాడు. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియాకు వచ్చిన మిత్రులను చేరదీసి వసతి, విద్య నిధికోసం కృషి చేస్తున్నాడు.

ఆనందంగా ఉంది



కుటుంబ సభ్యులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సహజమే. నేను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉండేది. ప్రస్తుతం నేను కాలిఫోర్నియాలో ఉండడంతో నాపుట్టిన రోజు సందర్భంగా మానాన్న చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తూ చేయూతనిస్తున్నా.

– మానాజీగారి ఆదిత్య, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, షాండియాగో

పాఠశాలకు ఎన్ఆ



న్యూయార్క్‌లో కుటుంబంతో పోటు రాజేశ్వర్‌రెడ్డి

చెన్నూర్‌రూరల్: చెన్నూర్ మండలం సుందరసాల గ్రామానికి చెందిన పోటు ప్రతాప్‌రెడ్డి, దేవేంద్ర దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు రాజేశ్వర్, చిన్న కుమారుడు శశికాంత్. వీరు స్వగ్రామంలో విద్యాభ్యాసం చేసి యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. రాజేశ్వర్‌రెడ్డి భార్య కీర్తీ ప్రియ, శశికాంత్‌రెడ్డి భార్య శ్రుతి అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. రాజేశ్వర్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి దుగ్నెపల్లి, కొమ్మెర గ్రామాల్లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో చదువుకున్నారు. పాఠశాలలపై ఉన్న మమకారంతో రాజేశ్వర్‌రెడ్డి తన స్వంత డబ్బులు రూ.15 వేలతో కొమ్మెర పాఠశాలకు గేటును ఏర్పాటు చేయిస్తున్నారు. ఏటా పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.1016 చొప్పున అందజేస్తున్నారు. శశికాంత్‌రెడ్డి దుగ్నెపల్లి పాఠశాలలో పదోతరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు రూ.1016 చొప్పున అందజేస్తున్నారు. ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.517 అందజేస్తున్నారు. కొమ్మెర పాఠశాల అభివృద్ధికి ఇటీవల

రాజే
హెచ్
ళ్లుగా
మల్లి
స్వం
మహ
వాన్ని
స్వగ్ర
లకు
అంద
రెడ్డి





సాక్షి
ఆదివారం | జనవరి | 7 | 2018

'వేకువ' ద్వారా కార్యక్రమాలు

కాగజ్‌నగర్‌టౌన్: 2015 ఏప్రిల్ 1న 'వేకువ' ఫౌండేషన్ స్థాపించి వివిధ దేశాల్లోని ఎన్ఆర్ఐలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ముగ్గురితో మొదలైన వేకువ ఫౌండేషన్ అంచలంచెలుగా ఎదిగి యూఏఈ, ఇతర దేశాల్లో ఉన్న వందమందికి పైగా సభ్యులతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రామలు నిర్వహిస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అవధూత శ్రీనివాస్



నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న ప్రతినిధి(ఫైల్)

యూఏఈలోని ఖతార్ గ్యాస్ కంపెనీలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా నోటు పుస్తకాలను అందిస్తున్నారు. లక్ష రూపాయలతో ఆరువేలకు పైగా నోట్‌బుక్‌లు, తదితర సామగ్రిని పేద విద్యార్థులకు అందిస్తున్నారు. నియోజకవర్గంలోని 22 ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ఆర్ఐ శ్రీనివాస్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రేరణ ప్రాజెక్టు ద్వారా మనోవికాస నిపుణులను నియమించి విద్యార్థులకు మానవ విలువలు తదితర అంశాల్లో తరగతులు నిర్వహించడం జరుగుతుంది.

పుట్టిన ఊరికి సేవ చేయడం సంతోషంగా ఉంది..



నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివాను. అప్పుడు ప్రభుత్వ పాఠశాలలో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందుల మధ్య కష్టపడి చదివాను. ఉపాధి కోసం గల్ఫ్‌కు వచ్చే యువత ఇబ్బందులకు గురికాకుండా సహాయపడుతున్నాం. మందమర్రికి చెందిన కొన్న రాజేశ్వర్, మంచిర్యాలకు చెందిన గద్వాల రాజేశం, నిర్మల్‌కు చెందిన మదుసూధన్,చెన్నూర్‌కు చెందిన చంద్రమోహన్ ఎన్ఆర్ఐలు నిధులు కేటాయించి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు.

– అవధూత గణేశ్‌కుమార్, ఖతర్



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందిస్తున్న వినయ్‌బాబు తండ్రి నవీన్‌బాబు

సేవలోనే 'వినయ'ం

- డల్లాస్‌లో ఉంటూ సామాజిక సేవ
- పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల పట్టణానికి చెందిన గోవిందం నవీన్‌బాబు– కరుణశ్రీ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడైన వినయ్‌బాబు అమెరికా టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో నాలుగేళ్లుగా ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు. తండ్రి నవీన్‌బాబు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో అచ్చలాపూర్‌లో ఎక్కువ కాలం ఉండాల్సి వచ్చింది. అక్కడ ప్రభుత్వ పాఠశాలలోనే వినయ్‌బాబు తండ్రి శిక్షణలో పాఠాలు నేర్చుకుంటూ పదోతరగతి పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌కు తర్వాతపై చదువుల నిమిత్తం డల్లాస్ వెళ్లి ఎంఎస్సీ పూర్తి చేశారు. చదువు పూర్తయిన తర్వాత సైబర్ ఇంజినీరింగ్‌లో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలన్న తపనతో తండ్రి నవీన్‌బాబుతో చర్చించారు. మూడేళ్ల క్రితం అచ్చలాపూర్, నీల్వాయి జెడ్పీ పాఠశాల, రేచినీ ప్రభుత్వ పాఠశాలల్లోని 160 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందించారు. బాసర ట్రిపుల్ ఐటీలో చదువుతున్న అచ్చలాపూర్‌కు చెందిన స్రవంతికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మంచిర్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు వారి వారి పుట్టిన రోజున ఒక పుస్తకం, పెన్ను అందజేస్తున్నారు. అదే పాఠశాలలో లైబ్రరీ కోసం రూ.4వేలు విలువ చేసే పుస్తకాలు అందజేశారు. పదోతరగతిలో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు రూ.516 చొప్పున ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహిస్తున్నారు. వైష్ణవ సంఘంలో చనిపోయిన వారికి పలువురికి 25 కిలోల బియ్యం, ఇతర సామగ్రి అందించారు.

ఉన్నంతలో సహాయం చేయాలనే



మనం సంపాదించిన దాంట్లో ఉన్నంతలో సహాయం చేయాలనే ఆలోచనకు వచ్చాం. నా తల్లిదండ్రులు నవీన్‌బాబు, కరుణశ్రీ సూచనలు స్వీకరిస్తూ సర్కారు బడిలోని విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లు అందించడం సంతోషంగా ఉంది. ఇక ముందు కూడా ఏదో విధంగా విద్యార్థులు, ఇతరులకు సహాయం చేస్తునే ఉంటాను.

– వినయ్‌బాబు, డల్లాస్

పత్రికల్లో కథనాలకు స్పందించి..



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న శ్రావణ్‌తెడ్ల

కుంటాల(ముథోల్): కుంటాల మండలం పెంచ్‌కల్‌పాడ్ గ్రామస్తులు గతేడాది నుంచి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపడం లేదు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వలంటీర్లను నియమించి చక్కగా బోధించడంతో వివిధ పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు నల్గొండ జిల్లా భువనగిరి గ్రామానికి చెందిన తెడ్ల శ్రావణ్ స్పందించారు. ప్రస్తుతం ఆయన యూఎస్ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. పెంచ్‌కల్‌పాడ్ పాఠశాలకు 5 ట్యాబ్‌లు, మూడు ల్యాప్‌టాప్స్, ఒక ప్రొజెక్టర్‌తో పాటు అవుట్‌డోర్, ఇన్‌డోర్స్‌కు సంబంధించిన ఆట వస్తువులను అందించి స్ఫూర్తినిచ్చారు. పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న రాజశ్రీని దత్తత తీసుకుని ఆమె చదువుకు అవసరమయ్యే విద్యానిధిని ఆయనే భరిస్తున్నారు. గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్ సూచన మేరకు ఆయన పాఠశాలను సందర్శించి ఈ కార్యక్రమాలను నేటికీ చేపడుతున్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తా..



నేను చదువుకున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుండేవి. వివిధ పత్రికల్లో పెంచ్‌కల్‌పాడ్ పాఠశాల గురించి వచ్చిన కథనాలు, గ్రామస్తుల ఐక్యత నన్ను స్పందించేలా చేశాయి. పెంచ్‌కల్‌పాడ్ గ్రామస్తులు 82 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం గర్వించదగ్గ విషయం. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సరఫరా చేయడంతో పాటు ప్రతిభ గల విద్యార్థి రాజశ్రీని దత్తత తీసుకుని ఆమెకు సహాయసహాకారాలు అందిస్తున్న. – తెడ్ల శ్రావణ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

...ఐల సేవలు

...శ్వర్‌రెడ్డి రూ.10వేలను పాఠశాల ...ఎం గంగాసింగ్‌కు అందజేశారు. పదే... జైపూర్ మండలం వెలిశాల ...ఖార్జున స్వామి ఆలయంలో తమ ...త ఖర్చులతో అన్నదమ్ములిద్దరూ ...శివరాత్రి రోజున కల్యాణ మహోత్స... జరిపిస్తున్నారు. భవిష్యత్‌లో సైతం ...ామానికి, తాము చదివిన పాఠశా... ఎల్లవేళలా సహాయ, సహకారాలు ...దజేస్తామని రాజేశ్వర్‌రెడ్డి, శశికాంత్ ...పేర్కొంటున్నారు.



కొమ్మెర విద్యార్థినికి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం



కుటుంబంతో శశికాంత్‌రెడ్డి



సాక్షి
ఆదివారం | జనవరి | 7 | 2018
10
Weekend Special

సంప్రదాయాలను నిక్షిప్తం చేస్తూ..

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల రెడ్డికాలనీకి చెందిన దేవరకొండ శ్రీనివాస్, ధనలక్ష్మీ దంపతుల కుమారుడు వికాస్ న్యూజిలాండ్‌లో వీడియో ప్రొడక్షన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. వికాస్ ప్రతిభను గుర్తించిన తెలుగు అసోసియేషన్, తెలంగాణ జాగృతి వారు అక్కడ నిర్వహించే బతుకమ్మ సంబరాల వీడియో చిత్రీకరణను వికాస్‌కే అప్పగించారు. వీడియో ప్రొడక్షన్ విభాగంలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఫిల్మ్ మేకింగ్, యానిమేషన్‌లో నైపుణ్యం పెంపొందించుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కొత్త టెక్నాలజీతో కంపెనీని ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వికాస్ పేర్కొంటున్నారు.


చిత్రీకరణలో వికాస్


న్యూజిలాండ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

విదేశీ గడ్డపై తెలుగు వెలుగు

ఆదిలాబాద్: తెలుగు ఖ్యాతిని ఎల్లలు దాటించారు. విదేశాల్లో ఉంటున్నప్పటికి తెలుగు భాషపై మక్కువతో సంస్థను ఏర్పాటు చేసి భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన కోట మల్లేష్ గత 18 సంవత్సరాలుగా లండన్ ఐటీ కన్సల్టెంట్ ఉద్యోగం చేస్తున్నారు. ఈయనతో పాటు అక్కడ ఉండే తెలుగు కుటుంబాలు కలిసి 2005 సంవత్సరంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థలో ఆదిలాబాద్‌కు చెందిన మల్లేష్ సమాచార పౌరసంబంధాల ప్రతినిధిగా పనిచేస్తున్నారు. తెలుగు భాషను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేసి తెలుగు పండుగలు, సంస్కృతీ, సంప్రదాయాలను ఉట్టి పడేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెబుతున్నారు. సంక్రాంతి, ఉగాది, దీపావళి ఇలా అన్ని పండుగలను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటారు. లండన్‌లో ఉన్న తెలుగు కుటుంబాలు సుమారు వెయ్యి మంది ఒక వేదికపై అన్ని పండుగలను, వేడుకలను జరుపుకుంటారు. తెలుగు వారి కోసం అక్కడ రెండు వీకెండ్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. ప్రతి శని, ఆదివారాల్లో ఈ పాఠశాలలో తెలుగు పిల్లలకు భరతనాట్యం, కూచిపూడి, సంగీతం వంటి ఆటపాటలను నేర్పిస్తున్నారు. ఇలా ప్రతి ఏడాది నిర్వహించే వేడులకు తెలుగు కవులు, కళాకారులు, సినిమా ఆర్టిస్టులను ఆహ్వానించి ఘనంగా సన్మానిస్తారు. బ్రిటీష్ హయంలో కడప కలెక్టర్‌గా ఉన్న సీపీ బ్రౌన్ తెలుగు భాషను ఆంగ్ల డిక్షనరీలోకి మార్చారు. కాగా లండన్‌లో ఉన్న ఆయన సమాధిని సంస్థ దత్తత తీసుకొని పర్యాటక కేంద్రంగా చేశారు.

లండన్‌లో జరిగిన ఉగాది వేడుకల్లో మల్లేశ్ (సర్కిల్‌లో)



బెల్లంపల్లి: సింగరేణి కార్మిక కుటుంబంలో జన్మించి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆ విద్యావంతుడు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వేడుకలను పరాయి దేశంలోనూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తోడ్పడుతున్నారు. తెలంగాణ నుంచి అమెరికాకు ఎవరు ఏ కార్యక్రమానికి వెళ్లినా ఆప్యాయంగా ఆహ్వానించి, అభిమానాన్ని పంచుతున్నారు. వారికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తున్నారు. మరోవైపు సేవా కార్యక్రమాలకు చేయూతనందిస్తూ పెద్ద మనసు చాటుకుంటున్నారు బెల్లంపల్లికి చెందిన తోడే వెంకటకృష్ణారెడ్డి.


అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో కృష్ణారెడ్డి ,ఇతర స్నేహితులు


కాలిఫోర్నియాలో బతుకమ్మ వేడుకలు

అమెరికాలో అందరివాడు

సేవా కార్యక్రమాలు..

అమెరికాలో ఉన్నా ప్రాంతీయ తత్వంతో పలు సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. వరంగల్ జిల్లా హసన్‌పర్తికి చెందిన నవీన్‌రెడ్డి అనే యువకుడు ఏడాది క్రితం అకాల మృతి చెందగా అక్కడ ఉన్న తెలంగాణ ఉద్యోగులతో సంప్రదించి రూ.25 లక్షలు మృతుడి కుటుంబానికి అందజేయడంలో వెంకటకృష్ణారెడ్డిదే ప్రధాన ప్రాత. హైదరాబాద్‌లో మహంకాళి బోనాలు వైభవంగా జరుపుకోవడానికి ఎన్నారైల తరపున నిధి వసూలు చేసి ప్రతి ఏటా టీడీఎఫ్ తరపున అందిస్తున్నారు. వేమనపల్లి మండలంలో ప్రభుత్వ శాఖ గ్రంథాలయం అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్‌లో గ్రంథాలయాల అభివృద్ధికి కొంత మొత్తం నిధిని సమకూర్చి పెట్టాలనే తలంపుతో ఉన్నట్లు ఆయన 'సాక్షి'కి తెలిపారు. తెలంగాణలో డిజిటల్ టెక్నాలజీకి సాంకేతిక సహకారం అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఉద్యోగం కోసం వెళ్లి..

బెల్లంపల్లి మున్సిపాలిటీ బూడిదగడ్డ బస్తీకి చెందిన తోడే బాపురెడ్డి-పద్మ దంపతుల కుమారుడైన వెంకటకృష్ణారెడ్డి 2015లో ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. అదే ఏడాది అమెరికాకు చెందిన ఆపిల్ కంపెనీలో సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్‌గా ఉద్యోగం సంపాదించారు. రెండేళ్ల నుంచి అక్కడే ఉంటున్న వెంకటకృష్ణారెడ్డి తెలంగాణ పర్వదినాలు, వేడుకలను అమెరికాలో నిర్వహించడానికి తోడ్పడుతున్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టీడీఎఫ్) అనుబంధ యువజన విభాగంలో వెంకటకృష్ణారెడ్డి కీలక భూమిక పోషిస్తున్నారు. కాలిఫోర్నియాలో ఉంటున్న ఆయన అక్కడ తెలంగాణకు చెందిన కుటుంబాలను సమన్వయపర్చడంలో, అందరూ కలిసి పర్వదినాలను జరుపుకోవడంలో సహాయపడుతున్నారు. బతుకమ్మ వేడుకలను అచ్చం తెలంగాణలో జరుపుకున్నట్లే అక్కడ నిర్వహించడంలో తోడ్పడుతున్న వారిలో వెంకటకృష్ణారెడ్డి ఒకరు. అమెరికాలో దాదాపు 30 రాష్ట్రాల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడానికి ఆయన కృషి చేస్తున్నారు. బోనాలు, దసరా, సంక్రాంతి, ఉగాది పండులను నిర్వహిస్తూనే మరోపక్క తెలంగాణ సంస్కృతి, కళలను కూడా సజీవంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ నుంచి అమెరికాకు ఉద్యోగ రీత్యా వెళ్లిన విద్యావంతులకు గైడ్ చేసి సలహాలు ఇవ్వడం, ఏదైనా సమస్యవస్తే ఇమ్మిగ్రేషన్ అటార్నీతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం, తెలంగాణ ప్రముఖులను రాజకీయాలకు అతీతంగా సాదరంగా ఆహ్వానించి గౌరవించడం వంటి కార్యక్రమాలో ఆయన ముందుంటూ అందరి మన్ననలు అందుకుంటున్నారు.


వెంకటకృష్ణారెడ్డి



ఎస్‌టీపీపీని అగ్రభాగాన నిలపాలి

సీఎండీ ఎన్. శ్రీధర్ పిలుపు

గోదావరిఖని(పెద్దపల్లి):

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించడంపై అభినందనలు తెలుపుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలోనే అగ్రభాగాన నిలపడానికి అధికారులు, ఉద్యో గులు కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ నెలలో ఎస్‌టీపీపీలోని యూనిట్–1 ప్లాంటు 100 శాతం పీఎల్ఎఫ్, యూనిట్–2 ప్లాంటు 99 శాతం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో స్టేషన్ సాధించిన 99.5 శాతం పీఎల్ఎఫ్‌తో ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలల కాలానికి 90 శాతం సగటు పీఎల్ఎఫ్‌కు ఎస్‌టీపీపీ ఎదిగిందన్నారు. తద్వారా దేశంలోని అత్యుత్తమ 25ప్లాంట్ల జాబితాలోనాలుగో స్థానం సాధించగలిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల్లో కూడా మంచిగా పనిచేసి అత్యుత్తమ పీఎల్ఎఫ్‌తో దేశంలోనే నంబర్ 1 స్థానానికి ఎదగాలన్నారు. అలా అయితే అటు సింగరేణికి, ఇటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమవుతుందన్నారు. ప్లాంటు ప్రారంభం నుంచి ఇప్పటివరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో పూర్తి సామర్థ్యంతో ప్లాంటు నుంచి విద్యుత్ ఉత్పత్తి జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న సీఎండీ ఎన్.శ్రీధర్

సోలార్ ప్లాంటు ఏర్పాటుకు ఆదేశం...

సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పనున్న సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కూడా సమీక్షించిన సీఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఅండ్ఎం డైరెక్టర్ ఎస్.శంకర్, చీఫ్ కో–ఆర్డినేటర్ ఎల్.లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్ సూర్, చీఫ్ ఓఅండ్ఎం జేఎన్ సింగ్, ఎస్‌టీపీపీ జీఎం బి.రాజేష్, ఎఫ్ అండ్ఏ జీఎం నర్సింహమూర్తి, సివిల్ జీఎం వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీసీలో రోజుకు 14వేల టన్నుల బొగ్గు

టేకులపల్లి(కొత్తగూడెం): కోయగూడెం ఓపెన్‌కాస్టు పిట్1లో రోజుకు 14వేల టన్నుల బొగ్గు అందుబాటులో ఉంటుందని ప్రాజెక్టు ఆఫీసర్ కాకురు వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం కేటీసీలోని సమావేశ మందిరంలో కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావాల్సినంత బొగ్గు అందుబాటులో ఉంటున్నందు వల్ల లారీలు, టిప్పర్లను సకాలంలో సిద్ధంగా ఉంచాలని కోరారు. వాహనాలు ఆలస్యం కావడం వల్ల రవాణాలో ఇబ్బంది అవుతుందని అన్నారు. ప్రస్తుతం కేటీసీలో జీ13, జీ17 బొగ్గు అందుబాటులో ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ వీసం కృష్ణయ్య, అధికారులు మధుసూదన్, రత్నం, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీఓ వేణుగోపాల్

జీడీకే -1 మంటలు

- గనిలోకి గాలి సరఫరా నిలిపివేత
- ముందు జాగ్రత్తగా కార్మికులను పైకి తీసుకొచ్చిన అధికారులు

గోదావరిఖని(పెద్దపల్లి): సింగరేణి రామగుండం రీజియన్‌లోని తొలి గని జీడీకే–1 గనిలో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. 4 గంటల సమయంలో గనిలోపలి నుంచి చెడుగాలి బయటకు పంపించే 3 లక్షల హెచ్‌పీ సామర్థ్యం గల మెయిన్ మెకానికల్ వెంటిలేటర్ నుంచి ఒక్కసారిగా దట్టంగా పొగ వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఫ్యాన్‌ను నిలిపివేసి గనిలో రెండో షిఫ్టు విధులు నిర్వహించేందుకు వెళ్లిన 180 మంది కార్మికులను ముందస్తుగా పైకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆర్జీ–1 జీఎం విజయ్ పాల్‌రెడ్డి పర్యవేక్షణలో యైటింక్లయిన్‌కాలనీ, మందమర్రి నుంచి వచ్చిన రెస్క్యూ బృందాలు అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నాయి.

కార్బన్ మోనాక్సైడ్ విడుదల..

జనగామ గ్రామ శివారులో 1961లో ప్రారంభమైన జీడీకే– 1 గనిలో వివిధ ఏరియాల్లో బొగ్గు ను వెలికి తీస్తూ వస్తున్నారు. పూర్వపు రోజుల్లో కేవింగ్ పద్ధతిలో బొగ్గును వెలికితీసిన అనంతరం ఏర్పడిన ఖాళీ స్థలాలను సిమెంట్ బిల్లల తో గోడలు నిర్మించి వదిలి పెట్టేవారు. (ప్రస్తుతం స్టోవింగ్ పద్ధతిలో బొగ్గు తీస్తూ ఖాళీ ప్రదేశంలో ఇసుకను నింపుతున్నారు.) ఇలా గనిలోని నాలుగో పొరలో 8వ, 10వ లెవల్‌లో కేవింగ్ పద్ధతిలో గోడలు నిర్మించారు. అయితే అప్పుడప్పుడు ఆ గోడలకు లీకేజ్ ఏర్పడి బయట ఉన్న ఆక్సిజన్‌తో చర్య జరిగి గోడలోపల ఉన్న బొగ్గు, కేబుల్ మండి కార్బన్ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఈ క్రమంలో కొద్దికొద్దిగా వచ్చిన మంటలు ఒక్కసారిగా పెద్దవిగా మారిపోయి పొగచూరుతాయి. గని నుంచి చెడుగాలిని బయటకు పంపించే ఫ్యాన్ ద్వారా ఈ పొగతో కూడిన సీఓ–3 కూడా బయటకు వస్తుంది. శనివారం సాయంత్రం కూడా జీడీకే–1గనిలో కూడా అదే జరిగింది. ఈ విషయాన్ని గమనించిన ఫ్యాన్ ఆపరేటర్ సమాచారాన్ని గని అధికారులకు చేరవేశారు. ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్ఓటు జీఎం ఎం.త్యాగరాజు, ఏజంట్లు సాంబయ్య, మనో హర్, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమాధికారు లు, రక్షణాధికారులు, ఏరియా ఆస్పత్రి వైద్యు లు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు ఫ్యాన్‌హౌస్ వద్దకు చేరుకుని తగు చర్యలు చేపట్టారు. 2002లో కూడా ఇదే గనిలోని ఓ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. అయితే ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యంగా వల్లనే జరిగిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. అధికారులెవరు గనిలోకి సరిగ్గా దిగకపోవడం, తనిఖీలు చేయకపోవడం, రక్షణ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.



గనిలోపలి నుంచి బయటకు వచ్చి అవుట్ మస్టర్ వేయించుకుంటున్న కార్మికులు

'వయో' బెంగ

నోటిఫికేషన్‌లో వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల వేడుకోలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం గతేడాది వివిధ ట్రేడులకు సంభందించి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పొందుపర్చిన వయోపరిమితిపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. 515 పోస్టుల భర్తీకోసం యాజమాన్యం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అందులో వయోపరిమితి 30+5గా ఇవ్వడంతో తెలంగాణ ప్రాంత నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలైన టీఎస్‌పీఎస్సీ, డీఎస్సీ, టీజెన్కో ఫారెస్ట్, టీఎస్ ఎంపీడీసీఎల్ నోటిఫికేషన్‌లో జనరల్ వారికి 35+5 వయోపరిమితిగా నిర్ణయిస్తున్నారు. దీనికి ప్రకారమే ఖాళీల భర్తీలను కూడా చేస్తున్నారు. అయితే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కూడా అదే వయోపరిమితిని నిర్ణయించాలని అభ్యర్థులు కోరుతున్నారు. అంతేకాకుండా 190 జీఓ ప్రకారంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో 35+5 వయోపరిమితి ప్రకారంగా ఉద్యోగ అవకాశం కల్పించాలనే నిబంధన ఉంది. యాజమాన్యం కూడా ఆ జీఓను అమలు చేయాలనేది వారి వాదన. వయోపరిమితిని పెంచి తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ఒక అవకాశం కల్పించాలని టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రుద్రంపూర్‌కు చెందిన నిరుద్యోగులు ఇప్పటికే వినతిపత్రం కూడా అందజేశారు. సుమారు 16 సంవత్సరాల తరువాత ఇంత ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది కానీ ఈ వయసు నిబంధనల వల్ల కార్మికుల పిల్లలమైన తమకు నష్టం వాటిల్లుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో తాము కోర్టును కూడా ఆశ్రయించామని, తమ విన్నపాన్ని ఆలకించి వయోపరిమితిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికుల పిల్లలు ఎంపీ కవితను వేడుకున్నారు.


కల్వకుంట్ల కవితకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు (ఫైల్)

అమలుకు నోచుకోని హామీలు

ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య

గోదావరిఖని(పెద్దపల్లి): ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 8వ తేదీన హైదరాబాద్ ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికులకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య అన్నారు. హామీల అమలు జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద, 17వ తేదీన జీఎం కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వై.గట్టయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కారుణ్య నియామకాలు, రూ.10 లక్షల వడ్డీలేని ఇంటి రుణం, మారు పేర్ల క్రమబద్ధీకరణ, ఏసీల బిగింపునకు ఉచిత విద్యుత్, ఉద్యోగవిరమణ పొందిన కార్మికులకు బకాయిల చెల్లింపు, సీఎంపీఎఫ్ రికవరీ, సీఎంపీఎఫ్ పాసు పుస్తకాలు, ఉద్యోగ విరమణ పొందిన రోజే గ్రాట్యూటీ, పెన్షన్ పత్రాల అందజేత, గనుల వారిగా ఉన్న ఖాళీల భర్తీ, లీవు ఎన్‌క్యాష్‌మెంట్, మెడికల్ బోర్డు సమావేశం ఏర్పాటు, తదితర హామీలను పరిష్కరించాలని ఈ ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. కాగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు పూర్తయినా గనులపైకి నాయకులు రావడంలేదన్నారు. కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. డిప్యూటీ సీఎల్‌సీ నుంచి లేఖ రాలేదనే కారణం చూపుతున్నారని, ఇది సరైంది కాదన్నారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకే ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్, రంగు శ్రీను, గండి ప్రసాద్, తాళ్ళపెల్లి మల్ల య్య, ప్రభుదాస్, బి.కనకయ్య, పరమాత్మ, బండి మల్లేశ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై.గట్టయ్య

మన మంచిర్యాల
సాక్షి మంచిర్యాల
ఆదివారం | జనవరి | 7 | 2018



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
హలో
ఏషియన్ శ్రీనివాస –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లక్ష్మి – ఒక్క క్షణం
మయూరి – 2 కంట్రీస్
తిరుమల(స్క్రీన్–1)(సీసీ)–
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
దేవి(స్క్రీన్–2)(సీసీ) –
హలో

'స్వచ్ఛ సర్వేక్షణ్'కు ఎంపికయ్యేలా చూడాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ వసుంధర

మంచిర్యాలటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో మున్సిపాలిటీ ఎంపికయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర కోరారు. పట్టణ ఐకేపీ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు పనిచేయాలన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పటి వరకు బాగా పనిచేసిన కార్మికులు, సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని తెలిపారు. మిగతా వారు సైతం పోటీచేలా తగిన ప్రోత్సాహకాలను ఇస్తామన్నారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడా జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అలాంటి వారికి జరిమానా తప్పనిసరిగా విధించాలన్నారు. మున్సిపాలిటీని స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికయ్యేలా బ్రాండ్ అంబాసిడర్‌గా జెడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన్ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ సాంబయ్య, ఏఈ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ సేవలకు పురస్కారం అందిస్తున్న చైర్‌పర్సన్

సంఘాలు- నియామకాలు



శ్రీనివాస్

లక్సెట్టిపేట: మున్నూరుకాపు సంఘం జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని మోదెలకు చెందిన పాదం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుల ఎన్నిక..

మంచిర్యాలక్రైం: మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి లచ్చన్న తెలిపారు. సభ్యుల సూచన మేరకు బొలిశెట్టి సత్యనారాయణ, ఈసంపల్లి రమేశ్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శంకరయ్య..

జన్నారం: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని పొన్కల్‌కు చెందిన కొంతం శంకరయ్యను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాలలో నిర్వహించిన సంఘం కార్యవర్గ సమావేశంలో నియామక పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. అలాగే మండలానికి చెందిన కాసెట్టి లక్ష్మన్, తోకల సురేశ్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా, ఉప్పు చంద్రశేఖర్, పూదరి నర్సయ్యను జిల్లా కార్యదర్శులుగా నియమించినట్లు తెలిపారు.

జాగృతి కన్వీనర్‌గా రాంమోహనచారి..

నస్పూర్: తెలంగాణ జాగృతి శ్రీరాంపూర్ కన్వీనర్‌గా కొండపర్తి రాంమోహనచారిని నియమించారు. శ్రీరాంపూర్‌లో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రాంమోహనచారికి జాగృతి జిల్లా కోశాధికారి పడాల వెంకటేశ్వర్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, మహిళా సాధికారతకు కృషి చేయాలని సూచించారు. జాగృతి జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ పండగ శివ, చెన్నూర్ నియోజకవర్గ కన్వీనర్ మేడి రాజశేఖర్, జైపూర్ మండల కన్వీనర్ రమేశ్‌గౌడ్ తదితరులున్నారు.

పట్టణంలో 'ఇంటింటికీ పీఎస్సార్'



మంచిర్యాలఅర్బన్: పీఎస్సార్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని 27వ వార్డులో శనివారం ఇంటింటికీ పీఎస్సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు ఇంటింటా తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు పడాల మాధవి, నాయకురాలు హేమలత, రజిత, కళావతి, పల్లవి, శైలజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లూరి భీమయ్య, ఆనంద్, ప్రసాద్, రవీందర్, తాజ్, షకీల్ తదితరులున్నారు.

ఆర్థిక చేయూత...

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని కర్ణమామిడిలో ఇటీవల విద్యుద్ఘాతానికి గురైన ఐత స్వామికి ప్రేంసాగర్‌రావు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసగౌడ్, చంచు ఆనంద్, శేఖర్, రవి, కుటుంబరావు, శ్రీశైలంగౌడ్ ఉన్నారు.

దండేపల్లి: మండలంలోని గూడెంలో ఇటీవల మృతిచెందిన వీఆర్ఏ దమ్ము రాజయ్య కుటుంబాన్ని ప్రేంసాగర్‌రావు పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ తోట లక్ష్మయ్య, నాయకులు గడ్డం త్రిమూర్తి, జాబు కాంతరావు, చుంచు శ్రీనివాస్, లచ్చయ్య, కాంతయ్య, రాజేశ్, శంకరయ్య, రాజేందర్, నగేష్ తదితరులున్నారు.

ఘనంగా చాలీసా పారాయణం

జన్నారం: హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమై 108 వారాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం కన్నుల పండువగా జరిగింది. గురుస్వామి భూమయ్య స్వామి, నిర్వహకులు కస్తూరి నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రారంభమైన పారాయణానికి రోటిగూడ గీతమాత ఆలయ పూజారి శ్రీ హరి మౌనస్వామి హాజరయ్యాయి. పారాయణం అనంతరం రామయజ్ఞం చేశారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ హాజరయి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు కైరం భీమాగౌడ్, భూమన్న, సుధాకర్, సత్తయ్య, లచ్చన్న, మారుతి తదితరులున్నారు.



పారాయణం చేస్తున్న భక్తులు

'బీజేపీపై తప్పుడు ప్రచారం మానుకోవాలి'

మంచిర్యాలసిటీ: ఎంఐఎం నాయకులు తమ పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని బీజేపీ నాయకులు సూచించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మతాలకతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. విదేశాల్లో మైనార్టీ విద్యార్థుల చదువుకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. ట్రిపుల్ తలాక్ బిల్లును రాజ్యసభలో కాంగ్రెస్ అడ్డుకోవడం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు తుల ఆంజనేయులు, కర్ణ శ్రీధర్, కృష్ణమూర్తి, శ్రీకాంత్ తదితరులున్నారు.

మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అజయ్

మంచిర్యాలక్రైం: సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వొడ్నాల అజయ్ డిమాండ్ చేశా రు. పట్టణంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్ ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో భరత్, వినిత్, మహేష్ ఉన్నారు.

పాఠశాలలో రాష్ట్ర బృందం తనిఖీ

శ్రీరాంపూర్: నస్పూర్ మండలంలోని సింగపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు తనిఖీ చేశారు. బృంద సభ్యులు కె.హరిప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా బోధన తీరును పరిశీలించారు. తెలుగు, గణితం, ఆంగ్లంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. డిజిటల్ తరగతులు ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు.

కస్తూరిబా పాఠశాల తనిఖీ

దండేపల్లి: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర మానిటరింగ్ టీం సభ్యుడు ధర్మేందర్ సింగ్ తనిఖీ చేశారు. పాఠశాలలో త్రీఆర్స్ అమలు, బోధన తీరు, విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రత్యేకాధికారి మంజుల, సీఆర్టీలు ఉన్నారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

దండేపల్లి: మండలంలోని చింతపల్లికి ఎమ్మెల్యే నిధుల నుంచి రెండు బోర్‌వెల్స్ మంజూరయ్యాయి. ఈ మేరకు డ్రిల్లింగ్ పనులను జెడ్పీటీసీ సభ్యుడు యశ్వంత్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్ల మధు, వార్డు సభ్యులు బాపు, తిరుపతి, నాయకులు శ్రీనివాస్, జనార్దన్, పోషయ్య తదితరులున్నారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఎస్సార్పీ- 1

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్సార్పీ 1 గని అన్ని గనులకు ఆదర్శంగా నిలిచింది. వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 3 నెలల ముందే సాధించింది. 2017–18 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యం 1.2 లక్షల టన్నులను శుక్రవారం రాత్రి షిఫ్ట్‌కే సాధించింది. ఇంత ముందుగా వార్షిక ఉత్పత్తి లక్ష్యం సాధించడానికి కృషి చేసిన కార్మికులను, సూపర్‌వైజర్లను, అధికారులను జీఎం సుభాని, ఏజెంట్ ఎం విజయభాస్కర్‌రెడ్డి, గని మేనేజర్ వెంకటరమణ శనివారం అభినందించారు. మిగితా డివిజన్‌లోని గనులు కూడా ఇదే స్ఫూర్తిగా తీసుకొని ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం పీవీ సత్యనారాయణ, డీజీఎం చిత్తరంజన్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దండేపల్లి: మండలంలో గత పది రోజులుగా నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించాలని అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ దత్తుప్రసాద్‌రావ్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలు, లంబాడాల మధ్య అల్లర్ల దృష్ట్యా మండలంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారని తెలిపారు. మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నెట్ లేక ధ్రువపత్రాల జారీలో ఆటంకం కలుగుతుందన్నారు. అల్లర్లు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సేవలు పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో లింగంపల్లి బాపు, జిల్లపెల్లి శ్రీనివాస్, గోళ్ల రాజమల్లు, దయాకర్, భానుచందర్ ఉన్నారు.

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్టా సమాత్వవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతీ!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతీ = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్లేవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయు, క్షంబుని సర్వం నహజన దైన్యస్థితి బోనడంచి సకలాశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(మూలం: భర్తృహరి - సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జటప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆధ్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుకవితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు
(మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నెచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ - దెస	2. సముద్రం- సంద్రం
3. రాజు - రాయడు	4. పుస్తకం - పొత్తము
5. పృథివి - పుడమి	6. భిక్షము - బిచ్చం
7. ఆకాశం - ఆకసం	8. కార్యము -కర్జము
9. శ్రీ - సిరి	

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తజన | బాంధవుఁ
U I I | U I U | I I I | U I I
దుజ్వల | బాణతూ | ణకో
U I I | U I U | I U

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
U U U | I I U | I U I | I I U
యుండంగ | హల్లెల్ల | వో
U U I | U U I | U

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

భూపోరాటానికి మద్దతివ్వండి


మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మంచిర్యాలక్రైం: పేదలు ఇంటి స్థలాల సాధన కోసం చేస్తున్న పోరాటానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కావాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి జాడి దేవరాజ్ అన్నారు. భూపోరాటానికి మద్దతునివ్వాలని కోరుతూ శనివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో పేదలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డిని కలిశారు. దేవరాజ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని ఉంటున్న పేదలకు వంద గజాల ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం చేస్తున్న పోరాటానికి పార్టీ మద్దతు ఉంటుందన్నారు. నాయకులు సుధాకర్, శంకర్, బత్తుల మధు, భూపోరాట కమిటీ సభ్యులు వజ్ర, రాజక్క, సువర్ణ, రమేష్, లక్ష్మి, చంద్రమొగిలి పాల్గొన్నారు.



ప్రమాదమని తెలిసినా...

“ మంచిర్యాల పట్టణంలోని జెడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరే వారి వ్యాపారానికి వేదికగా మారింది. పూలమ్ముకునే వ్యాపారస్తులు ట్రాన్స్‌ఫార్మర్ కిందనే పూలను ఉంచి అమ్మకాలు సాగిస్తున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదం. కానీ పొట్టకూటి కోసం ఈ తిప్పలు తప్పడం లేదు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, గెల్లు నర్సయ్య, మంచిర్యాల

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి చేయూత

- రఘుచందర్‌ను ఆరోగ్యశ్రీ ద్వారా ఆదుకుంటాం
- విప్ నల్లాల ఓదెలు.. రూ.10వేల సాయం అందజేత

జైపూర్(చెన్నూర్): రెండు కిడ్నీలు చెడిపోయి నరకయాతన అనుభవిస్తున్న యువకుడికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించి ఆదుకుంటామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి రూ.10వేల సాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన ఆసంపల్లి రాజక్క–రాజయ్య దంపతుల కుమారుడు రఘుచందర్ గత ఆరునెలలుగా రెండు కిడ్నీలు చెడిపోయి మంచం పట్టాడు. నిరుపేదలైన తల్లిదండ్రులు కుమారుడికి మెరుగైన వైద్యం చేయించలేక తల్లడిల్లుతున్నారు. వీరి దయనీయ స్థితిపై ఇటీవల సాక్షి కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన ఓదెలు శనివారం బాధిత కుటుంబాన్ని కలిసి రఘుచందర్ ఆరోగ్య పరిస్థితి గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కూలీ పనులు చేస్తూ జీవనం గడుపుతున్నామని, ఎదిగిన కొడుకు ఆరు నెలలుగా మంచానికే పరిమితం కావడంతో ఏం చేయాలతో తోచడం లేదని తల్లి రాజక్క తెలిపింది. తన కుమారుడిని కాపాడాలని విప్ ఓదెలు కాళ్ల మీదపడి కన్నీరుపెట్టింది. దీనికి చలించిన ఓదెలు.. రఘుచందర్‌కు మెరుగైన చికిత్స అందేలా చూస్తానన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితులతో పాటు పలువురు సహాయం అందించడానికి ముందుకువచ్చారు. విప్ వెంట సర్పంచ్ భీమిని రాజయ్య, ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రిక్కుల మధుకర్‌రెడ్డి, చెన్నూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శీలం వెంకటేష్, బేతు తిరుపతిరెడ్డి, ఇరిగిరాల లింగయ్య, గద్దల చందు ఉన్నారు.


రఘుచందర్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న విప్ ఓదెలు

సాక్షి ఎఫెక్ట్..

ప్రజ్ఞా భారతి డైరీ ఆవిష్కరణ

మంచిర్యాలటౌన్: ప్రజ్ఞా భారతి నూతన సంవత్సర డైరీని డీసీపీ వేణుగోపాల్‌రావు శనివారం ఆవిష్కరించారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమస్యలపై పరిష్కారాలను కనుగొనడంలో మేధావులు తమవంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు డేగ రవీందర్, కోశాధికారి డాక్టర్ కండె కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చందా కిరణ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్–4కు శ్రీకారం

- ఈ నెల 6 నుంచి 31 వరకు..
- ఐదు ప్రత్యేక బృందాలతో తనిఖీలు
- లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ రవికుమార్


మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ రవికుమార్

మంచిర్యాలక్రైం: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపెల్లి జిల్లాల్లో నాలుగో విడత ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ రవికుమార్ తెలిపారు. ఆయన కార్యాలయంలో శనివారం రెండు జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఐదుగురు ఎస్సై స్థాయి అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. డ్రాపౌట్ విద్యార్థులు, బాలకార్మికులు, భిక్షాటన చేస్తూ అనాథలుగా తిరుగుతున్న వారికి భవిష్యత్‌నిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 6నుంచి 31 వరకు తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు బాలకార్మికులకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్ 96184 04384కు అందించాలని కోరారు. సమాచారమిచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. రవూఫ్‌ఖాన్, డీసీపీవో ఆనంద్, శాంత, ఎస్సైలు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం అడ్డుకున్న పోలీసులు



బెల్లంపల్లి: బెల్లంపల్లి కాంటా చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ కాలబెట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించి అడ్డుకుందనే కారణంతో శుక్రవారం బెల్లంపల్లిలో బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. దీనికి ప్రతిగా శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు సిద్ధపడ్డారు. దిష్టిబొమ్మపై కిరోసిన్ చల్లి నిప్పంటించారు. అక్కడ బందోబస్తు విధులు నిర్వహిస్తున్న వన్‌టౌన్ ఎస్సై ప్రేమ్‌కుమార్ నిలువరించేందుకు ప్రయత్నించారు. ఎస్సై, పోలీసులు మంటలు ఆర్పేందుకు యత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య స్వలంగా తోపులాట జరిగింది. అనంతరం పోలీసులు దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకుని కాంగ్రెస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, టీపీసీసీ కార్యదర్శి సూరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఫ్జల్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు బానయ్య, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి జయరాం, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులున్నారు.

హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్‌సీ) : 87908 11433,
చెన్నూర్‌రూరల్: 96661 54367,
మందమర్రి: 81063 85108,
జైపూర్: 85209 45664,
రామకృష్ణాపూర్: 99892 36655
భీమారం: 9441166869,
కోటపల్లి: 9014415943,
మందమర్రి రూరల్: 9949703181



నెరవేరిన దశాబ్దాల కల



కత్తెరసాల వాగు పాత వంతెనపై ప్రవహిస్తున్న నీరు (ఫైల్)



కత్తెరసాల వాగుపై నిర్మాణమైన నూతన వంతెన

- కత్తెరసాల వాగుపై పూర్తయిన వంతెన నిర్మాణం
- కొనసాగుతున్న రాకపోకలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న 30 గ్రామాల ప్రజలు

చెన్నూర్‌రూరల్: సుమారు 35 ఏళ్ల క్రితం వాగుపై కత్తెరసాల సమీపంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందో అన్నట్లుగా ఉంది. ప్రతీనిత్యం వందలాది వాహనాలు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఏ సమయంలో వంతెన కూలుతుందోనని గ్రామాల ప్రజలు ఆందోళన చెందారు. మండలంలోని కత్తెరసాల సమీపంలో వాగుపై 1982లో రూ.16 లక్షలతో ఈ వాగుపై వంతెన నిర్మించారు. భారీ వాహనాల రాకపోకలకు వంతెన కుంగింది. 2007లో వంతెన ఎడమ భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ వంతెన అవతలి వైపు దుగ్నెపల్లి, అంగ్రాజ్‌పల్లి, కొమ్మెర, ఆస్నాద గ్రామాలతోపాటు 30 గ్రామాలు ఉన్నాయి. ప్రతీ ఏటా వర్షాకాలంలో భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి వంతెనపై నుంచి వరద నీరు పారి రాకపోకలకు ఆటంకం కలిగేది. ఎటు నుంచి మండల కేంద్రానికి వెళ్లే అవకాశం ఉండేది కాదు. వంతెన శిథిలావస్థకు చేరి ఒక వైపు కుంగి ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లుగా ఉండేది.

వర్షాకాలంలో ఇబ్బంది

గతంలో ఉన్న వంతెన పూర్తిగా కుంగిపోయి శిథిలావస్థకు చేరింది. వర్షాకాలం వస్తే ప్రజలు ఇబ్బంది పడేవాళ్లు. వాగు ఉప్పొంగి వారి బాధలు వర్ణణాతీతం. వంతెన నిర్మాణం పూర్తవడంతో వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి.

నూతన వంతెన నిర్మాణానికి మోక్షం

కత్తెరసాల వాగుపై ఉన్న వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఎట్టకేలకు 35 ఏళ్లకు నూతనంగా వంతెన నిర్మాణానికి మోక్షం కలిగింది. నూతనంగా వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు రూ.3.25 కోట్లు మంజూరు చేసింది. 2016 ఏప్రిల్‌లో పనులు ప్రారంభించారు. మధ్యలో కొన్ని ఆటంకాలు వచ్చినప్పటికి వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయడంతో 30 గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగాయి. గతంలో ఉన్న వంతెన ఎప్పుడో కూలుతుందో తెలియక ప్రజలు వర్షాకాలంలో ఆందోళన చెందేవారు. ప్రస్తుతం వంతెన పూర్తిగా నిర్మాణం కావడంతో ప్రజలు కష్టాలు తీరాయి. ప్రస్తుతం వాహనాలు రాక పోకలు కొనసాగుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మా కష్టాలు తీరాయి



కత్తెరసాల వాగుపై ఎన్నోఏళ్ల క్రితం వంతెన నిర్మించారు. కానీ అది ఇప్పుడు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వర్షాకాలం వస్తే వంతెనపై నుంచి నీరు పారి రాకపోకలకు ఆటంకం కలిగేది. కానీ ఇప్పుడు కొత్తగా వంతెన నిర్మించడంతో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. వంతెన పూర్తి కావడంతో మా కష్టాలు తీరాయి.

– శ్రీకాంత్, సుందరసాల

భయం ఉండదు



మాకు ప్రతీ ఏటా వర్షాకాలంలో కత్తెరసాల వాగు మీదుగా వెళ్లాలంటే భయంగా ఉండేది. భారీ వర్షం కురిస్తే వంతెన కుంగిపోయి ఉండటంతో వాగు నీరంతా వంతెన పై నుంచి పారి రాకపోకలకు ఆటంకం ఏర్పడేది. కొత్త వంతెన నిర్మాణంతో మా కష్టాలు తొలగిపోతాయి. ఇక మాకు ఎలాంటి భయం ఉండదు.

– సత్యనారాయణ, సోమనపల్లి

పొంచి ఉన్న ప్రమాదం



భీమారం: మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేక ప్రమాదకరంగా ఉంది. దీంతో ఈ రహదారి మార్గాన రాకపోకలు సాగించే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 8790811433

భీమారం రైతు జేఏసీ కమిటీ ఏర్పాటు



నియామకపత్రం అందిస్తున్న నాయకులు

భీమారం: భీమారం రైతు జేఏసీ గ్రామ కమిటీని శనివారం ఏర్పాటు చేసినట్లు జిల్లా చైర్మన్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు. అధ్యక్షుడిగా బానోత్ మధుకర్, ఉపాధ్యక్షుడిగా పెండ్యాల మధుకర్, కార్యదర్శిగా సమ్మన్న, సలహాదారుగా పోటు మురళీధర్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి నారాయణ, గౌరవ అధ్యక్షుడిగా ఎడ్ల నారాయణను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ కట్కూరి ప్రకాశ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోట శ్రీరాములు, యూత్ కమిటీ చైర్మన్ నాగభూషణం పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

కోటపల్లి: విధులపై నిర్లక్ష్యం చేస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాతర్ల నాగరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వార్డెన్ స్థానికంగా ఉండకుండా దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు సక్రమంగా ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

మందమర్రిరూరల్: మండలంలోని అందుగులపేట పంచాయతీలో మాల వాడలో నూతనంగా వేస్తున్న సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ లింగాల మల్లయ్య శనివారం పరిశీలించారు. సిమెంట్ రోడ్డు వేయడం వల్ల రెండు కాలనీల ప్రజలకు రాకపోకలు సులువు అవుతాయని అన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా లూయిస్ బ్రెయిలీ వర్ధంతి



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసిన దివ్యాంగులు

రామకృష్ణాపూర్: లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని దివ్యాంగుల చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివ్యాంగుల చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు మెడపట్ల సతీశ్ మాట్లాడుతూ బ్రెయిలీ పుట్టిన 4వ ఏటా ప్రమాదవశాత్తు కంటిచూపు కోల్పోయాడని అయితే లైవ్‌టైప్ పద్ధతిలో చదివి ప్రొఫెసర్ అయ్యారని అన్నారు. అంధులు చదువుకునేలా అక్షర లిపి రూపొందించి వారు చదువుకోవటమే లక్ష్యంగా అనేక పరిశోధనలు జరిపిన గొప్పవ్యక్తి బ్రెయిలీ అని కొనియాడారు. కార్యక్రమంలో సభ్యులు సముద్రాల చిరంజీవి, రామిల్ల చంద్రయ్య, ఖలీల్, సతీశ్, బూరుగు స్వామి, విజయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

కోటపల్లి: మండలంలోని ఆన్నారం గ్రామానికి చెందిన జేఏసీ మండల కన్వీనర్ కామ బాపు ఇటీవల మృతి చెందగా శనివారం ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్ వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కామ బాపు కుటుంబాన్ని అదుకుంటామన్నారు. గట్టాగౌడ్, నరేందర్‌రెడ్డి, ఉన్నారు.



కామ బాపు కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



మన చెన్నూర్

సాక్షి మంచిర్యాల
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
హలో
ఏషియన్ శ్రీనివాస –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లక్ష్మి – టైగర్ జిందా హై
మయూరి – విక్రం 10
తిరుమల(స్క్రీన్–1)(సీసీసీ)–
హలో
దేవి(స్క్రీన్–2)(సీసీసీ) –
ఎంసీఏ, (మిడిల్ క్లాస్ అబ్బాయి)

పంట బీమా చెక్కుల అందజేత



రైతులకు చెక్కులు ఇస్తున్న వ్యవసాయాధికారులు

చెన్నూర్: మండలంలోని 101 మంది రైతులకు శనివారం వాతావరణ ఆధారిత పంటల బీమా చెక్కులను అందజేసినట్లు ఏవో ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఏఈవో సుమలత పాల్గొన్నారు.

'డబుల్' ఇప్పించండి సారూ..



విప్‌కు విన్నవిస్తున్న నర్సింహస్వామి

జైపూర్: మండలంలోని కుందారం గ్రామానికి శనివారం విచ్చేసిన ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలును ఆ గ్రామానికి చెందిన వొల్లాల నర్సింహస్వామి కలిసి తనకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించాలని వేడుకున్నాడు. ఆయన ఇంటిని చూశారు. డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని పలుమార్లు అధికారులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని నర్సింహస్వామి వాపోయాడు. ఇప్పటికైనా తనకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించాలని కోరడంతో విప్ ఇప్పిస్తానన్నారు.

ఉద్యోగులు సంఘటితం కావాలి



కార్యవర్గ ఎన్నిక పత్రాలు అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

మందమర్రి: వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఉద్యోగులంతా సంఘటితమై హక్కులు సాధించుకోవాలని జిల్లా అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కొన్నేళ్లుగా బకాయి ఉన్న ఉపకేంద్రాల కిరాయి డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక అరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు సంఘ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం మందమర్రి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పి. పద్మావతి, ఉపాధ్యక్షురాలిగా బి. సంధ్యారాణి, కార్యదర్శిగా జె.జ్యోతి, సంయుక్త కార్యదర్శిగా ఎం. సైదులు, కోశాధికారిగా ఎం.సరితను ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తలూరి సతీశ్ తెలిపారు. జిల్లా నాయకులు రాజశ్రీ, సుశీల, చంద్రలీల, వరప్రసాద్ పాల్గొన్నారు.

చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే1 సుభాష్‌నగర్‌లో చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని కోరుతూ బోడ జనార్దన్ యువసేన అధ్యక్షుడు బన్నీ, ప్రధాన కార్యదర్శి చొప్పదండి అరుణ్‌కుమార్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. చెత్తకుండీలు లేక ఎక్కడిచెత్త అక్కడే పడి ఉంటుందని దీంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలబారిన పడుతున్నామని పేర్కొన్నారు. కుండీల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. యువసేన నాయకులు కళ్యాణ్, అజయ్ తదితరులు ఉన్నారు.

అన్ని గ్రామాలకు గోదావరి నీరిస్తాం

- ప్రభుత్వ విప్ ఓదెలు



దోబీగట్లు ప్రారంభిస్తున్న విప్ ఓదెలు

జైపూర్: తాగునీటి పథకంలో భాగంగా నియోజకవర్గంలో రూ.300 కోట్లతో గ్రామాల్లో పైపులైన్లు, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, త్వరలో అన్నిగ్రామాలకు గోదావరి తాగునీరందిస్తామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. మండలంలోని కుందారం గ్రామంలో జీపీ నిధులు రూ.4 లక్షలతో గ్రామంలో నిర్మించిన దోబీగట్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే సీసీ రోడ్డు నిర్మించామని మరికొన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తోందన్నారు. వచ్చేఖరీఫ్ నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున రైతులకు ఎరువుల ఖర్చులు అందించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చెత్తబుట్టలు అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ కోరారు. ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ తుమ్మనపల్లి విజయలక్ష్మిరామారావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు రవి, వెంకటేశ్, రుపతిరెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకాగౌడ్, దేవయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో పీఈటీ ప్రతిభ



శ్రీనివాస్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చెన్నూర్‌రూరల్: ఈనెల 4,5 తేదీల్లో రామకృష్ణాపూర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో మండలంలోని ఆస్నాద గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పీఈటీగా పని చేస్తున్న గాజుల శ్రీనివాస్ పాల్గొని ప్రతిభ కనబరిచాడు. హై జంప్‌లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం, 400ల మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానంలో నిలిచాడు. గత నెల 29, 30 తేదీల్లో బెల్లంపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో 400ల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు శనివారం శ్రీనివాస్‌ను అభినందించారు.

బీఎస్పీ నుంచి బహిష్కరణ

మందమర్రి: బీఎస్పీ జిల్లా కోశాధికారిగా పని చేసిన అనపర్తి యువరాజ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బాలయ్య ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగపిండి రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాడని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు యువరాజ్‌ను బీఎస్పీ నుంచి తొలగించినట్లు తెలిపారు.

ఆరోగ్యపరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజలింగు



రామకృష్ణాపూర్: తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మోతె రాజలింగును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ శనివారం తెలిపారు. కాలుష్యం, మద్యపానం, గుట్కా, డ్రగ్స్, కల్తీ ఆహారం తీసుకోవటం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వీటిపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఆరోగ్య పరిరక్షణ సంఘం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అవగాహన సదస్సు ఏర్పాటుచేస్తామని తెలిపారు.

వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు



ఆంజనేయుడి చరిత్ర గురించి వివరిస్తున్న పూజారి

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక అభిషేక, అర్చన పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా, ఎటువంటి కీడు జరగకుండా ఉండాలని కోరుతూ చెన్నూర్ తీరహనుమాన్ ఆలయ అర్చకుడు రాకేష్ త్రిపాఠి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. మహిళలు మంగళహారతులతో ఆలయానికి తరలివచ్చారు. ఆంజనేయుడి చరిత్ర వివరించారు. ఉప సర్పంచ్ భైరి రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మ దంపతులు, ఆలయ పూజారి సత్యనారాయణ ఈ పూజలో పాల్గొన్నారు.

హలో సాక్షి..
బెల్లంపల్లి (ఆర్సీ) : 9701909596
తాండూర్ : 9440938410
కాసిపేట : 9491466824
నెన్నెల : 9908762003
వేమనపల్లి : 9951984959
భీమిని : 9989745832

సాక్షి మంచిర్యాల
మన బెల్లంపల్లి
ఆదివారం | జనవరి | 7 | 2018



బిర్యాణి ఘుమఘుమలు

- బెల్లంపల్లిలో పసందైన బిర్యాణి
- భోజన ప్రియుల ఆదరణ
- పట్టణంలో ప్రత్యేకంగా హోటళ్లు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో పసందైన బిర్యాణి వంటకాలు భోజన ప్రియులను ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేకంగా వెలిసిన హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు రకరకాల బిర్యాణీలు అందిస్తూ మనసు దోచుకుంటున్నాయి. మంచిర్యాల వంటి పట్టణానికి వెళ్లకుండా అంతకు మించిన రీతిలో బిర్యాణీలు ఇక్కడ లభ్యమవుతున్నాయి. నోరూరించే వంటలతో పాటు రుచి, శుచిలో మేటీగా నిలుస్తూ ప్రత్యేకత కనబరుస్తున్నాయి.



చికెన్ కర్రీ తయారీ..

బెల్లంపల్లిలో చేయి తిరిగిన నలభీములు పసందైన బిర్యాణి, ఇతర మటన్, చికెన్ వంటలు భోజన ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నోరూరించే వంటలు తయారు చేసి మళ్లీ మళ్లీ బెల్లంపల్లి మాంసాహా ,చికెన్ వంటలు తినాలనిపించేలా చేస్తున్నారు. పట్టణంలోని హోటళ్లు వేటికి అవి ప్రత్యేకత కనబరుస్తున్నారు. కాల్‌టెక్స్ ఏరియాలోని 'నదీమ్' హోటల్ విభిన్నత ప్రదర్శిస్తుంది. ఆ హోటల్ పేరు తెలియని భోజన ప్రియులు చుట్టుపక్కల ఎవరూ లేరంటే ఏమాత్రం అతిశక్తి కాదు. బిర్యాణి భోజనమంటే ఎవరికైనా నదీమ్ హోటలే తక్కున గుర్తుకు వస్తుంది. హోటల్ యాజమాని మహ్మద్ గౌస్ చేతి వంట రుచి ఒక్కసారి చూస్తే ఎవరైనాసరే ఎన్నటికీ మరువరూ. అంత కమ్మగా మటన్, చికెన్ వంటలు చేస్తారు. ఈ హోటల్‌కు ఎక్కడెక్కడి నుంచో ప్రత్యేకంగా వచ్చి తృప్తిగా బిర్యాణి ఆరగించి వెళతారు. దాదాపు 40 ఏళ్ల నుంచి గౌస్ హోటల్ రంగంలో ఉండడంతో వంటల తయారీలో అతనిది అందె వేసిన చేయి అంటుంటారు భోజన ప్రియులు.

ఎవరికివారిదే ప్రత్యేకత..

బెల్లంపల్లిలో ఇటీవల పలు హోటళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్కో హోటల్‌లో ఒక్కో తీరైన వంటలు తయారు చేసి ఆకర్శిస్తున్నారు. ముఖ్యంగా బావాచీ లక్కీ హోటల్, రైల్వే స్టేషన్ ఏరియాలో కొత్తగా ప్రారంభించిన హోటల్, కాంటా చౌరస్తాలో ఉన్న మరో హోటల్ బిర్యాణికి ప్రసిద్ధిగాంచాయి.

క్యాటరింగ్‌కు భలే ఆదరణ..

హోటళ్లతో పాటు క్యాటరింగ్‌కు కూడా ఆదరణ బాగుంది. ఆర్డర్లకు అనుగుణంగా వంటలు తయారు చేసి క్రమంగా ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. ఇందులో శ్రీనివాస్, బాలరాజు, కృష్ణ, అలీ, వెంకటేష్ తదితరులు ప్రఖ్యాతిగాంచారు. ఒక్కో క్యాటరింగ్ నిర్వహకుడు ఒక్కో వంటలో నిష్ణాతులుగా పేరు గడించారు. చికెన్, మటన్‌లలో ఎన్నో రకాల వెరైటీలు తయారు చేసి గిరాకీ రాబట్టుకుంటున్నారు. కొందరు 'పాయా', బోటి, ఇతర వంటకాల తయారీలో సిద్ధహస్తులుగా ప్రసిద్ధిగాంచారు.

ఇతర ప్రాంతాలతో పోల్చితే నాన్ వెజ్ వంటలకు బెల్లంపల్లి హోటళ్లు, క్యాటరింగ్ నిర్వహకులు ఎంతో ప్రత్యేకతను కనబరుస్తూ ఘుమఘుమలతో మైమరిపిస్తున్నారు.



వడ్డించేందుకు సిద్ధంగా చికెన్ బిర్యాణి

విద్యుత్ తీగలు సవరించాలి





బెల్లంపల్లి: మండలంలోని పెర్కపల్లి గ్రామంలో ఆటో స్టాండ్ వద్ద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. చేతికందే ఎత్తులో ఉన్నాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి రాకపోకలు సాగించే ప్రజలు భయపడుతున్నారు. కొన్నాళ్ల నుంచి కరెంట్ తీగలు కిందికి వేలాడుతున్నా ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా తీగలు సవరించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

- ప్రశాంత్, గ్రామవాసి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

అడవి పందుల దాడిలో మొక్కజొన్న ధ్వంసం

కాసిపేట: మండలంలోని పెద్దనపల్లి శివారు ప్రాంతంలో ఆరుట్ల చంద్రయ్య అనే రైతు మొక్కజొన్న పంటపై అడవిపందులు శనివారం దాడిచేశాయి. మొక్కజోన్న ఏపుగా పెరుగుతున్న సమయంలో పందులు దాడిచేసి నష్టం కలిగించాయని రైతు వాపోయాడు. అధికారులు స్పందించి పరిహారం అందజేయాలని కోరాడు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు



దుస్తులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ నిర్వహకులు

బెల్లంపల్లి: లయన్స్‌క్లబ్ బెల్లంపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని పెద్దనపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు అందజేశారు. లయన్ ఎస్.నర్సింగం, ఎన్.వెంకటేశ్వర్లు ఆర్థిక సాయంతో బ్యాగులు ప్రదానం చేశారు. కన్నాలబస్తీలో లయన్ గోపాలకృష్ణ ఆర్థిక సాయంతో దుప్పట్లు పంపిణీ చేశారు. పెద్దనపల్లి, తాండూర్ మండలం కర్షలఘటం, కాసిపేట మండలం బుగ్గ గూడెం ప్రజలకు లయన్ సభ్యుల ఆర్థిక సాయంతో దుప్పట్లు, చీరలు, దోవతులు, లుంగీలు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజలింగు, పి.రాజన్న, కోశాధికారి ప్రభాకర్, నిర్వహకులు సిలువేరి నర్సింగం, మాదరబోయిన భాస్కర్, సువర్ణ, సత్యనారాయణ, సత్యనారాయణ, కేశవరావు, నయూమ్, సుదర్శన్ తదితరులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

యూటీఎఫ్ క్యాలెండర్ విడుదల

బెల్లంపల్లి: యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం సబ్ కలెక్టర్ రాహుల్ రాజ్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమసంఘం ముందంజలో ఉందన్నారు. విద్యావ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతోందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నర్సింహాస్వామి, ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్, సభ్యులు కళామోహిని, బబిత, శ్రీనివాస్, అక్బర్ అలీ పాల్గొన్నారు.



క్యాలెండర్ విడుదల చేస్తున్న సబ్ కలెక్టర్, నాయకులు

అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

తాండూర్: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ, తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 17న స్కీమ్ వర్కర్ల దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ రామచంద్రయ్యకు నోటీస్ అందించారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఐసీడీఎస్‌కు సరిపడా నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ. 18 వేలు చెల్లిస్తూ అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 19ని రద్దు చేసి అంగన్‌వాడీ టీచర్లకు రూ.3 లక్షలు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు రూ. 2 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ జిల్లా నాయకుడు దాగం రాజారాం, నాయకులు ఏల్పుల శంకర్, యూనియన్ మండల అధ్యక్షురాలు లీలారాణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, సుజాత, శారద, తదితరులున్నారు.



తహసీల్దార్‌కు నోటీస్ అందజేస్తున్న అంగన్‌వాడీలు

లోకల్ వాయిస్

ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి



నెన్నెల: నెన్నెల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు బెల్లంపల్లి నుంచి నెన్నెలకు ఫైర్ ఇంజిన్ రావాల్సి వస్తుంది. ఈ లోపు జరగాల్సిన నష్టం జరుగుతుంది. నెన్నెలలో స్టేషన్ ఏర్పాటయ్యేలా చూడాలి.

- కంపెల రమేశ్, నెన్నెల

హాస్టల్ ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలి. హాస్టల్ వసతి లేకపోవడంతో ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ప్రతిభ ఉండి నిరుపేదలు కావడంతో చదువుకోలేకపోతున్నారు. బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తే ఎందరికో సౌకర్యంగా ఉంటుంది. - బి.అంజిచారి, నెన్నెల



వెండితెర



హలో
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ
వెంకటరమణ
(కాగజ్‌నగర్)11.00,2.00, 6.00, 9.00

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

తాండూర్: ట్రిపుల్ తలాక్ బిల్లుపై కాంగ్రెస్ ధ్వంద వైఖరి అవలంభిస్తుందని పేర్కొంటూ బీజేపీ నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉనికి చాటుకునేందుకు కుటిల రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ట్రిపుల్ తలాక్ బిల్లుకు రాజ్యసభలో బేషరతుగా కాంగ్రెస్ సభ్యులు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిలువేరు శేషగిరి, బీసీ సెల్ జిల్లా కన్వీనర్ తుకారాం, బీజేఎంఎం మండల అధ్యక్షుడు తౌటం రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్‌గౌడ్, నాయకుల అశోక్, శేఖర్, వెంకటేష్, రాజేశం, శ్రీనివాస్, సురేష్, తదితరులున్నారు.

ట్యాంక్ నిర్మాణానికి భూ విరాళం



విరాళంగా ఇచ్చిన భూమిని చూపెడుతున్న పోచం

సాక్షి ఎఫెక్ట్..

వేమనపల్లి: మండలంలోని కల్మలపేటలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చిక్కుముడి వీడింది. గ్రామానికి చెందిన దుర్గం పోచం భూమి విరాళంగా ఇచ్చేందుకు ముందుకొచ్చాడు. గ్రామ త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం 60 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్ మంజూరు చేసింది. నిర్మాణ స్థలం విషయమై అధికార పార్టీ నాయకుల్లో ఆధిపత్య పోరు మొదలైంది. ఈ విషయమై 'సాక్షి'లో 'అక్కడ అలా ఇక్కడ ఇలా' శీర్షికతో ఈనెల 5న కథనం ప్రచురితమైంది. భూమి కేటాయించాలని డీఈవో ఆదేశాలు జారీ చేయడం, అయినా ఎస్ఎంసీ ఒప్పుకోక పోవడం తెలిసిన విషయమే. దీనిపై స్పందిం చిన దుర్గం పోచం తన తండ్రి దుర్గయ్య జ్ఞాపకార్థం స్థలం ఇస్తున్నట్లు ప్రకటించారు. 301 సర్వే నెంబర్‌లో గుంట స్థలం విరాళంగా ఇస్తున్నట్లు గ్రామ పెద్దల ముందు దానపత్రం రాసిచ్చాడు.

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

- ఎమ్మార్పీఎస్, విపక్షాల రాస్తారోకో

బెల్లంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్, విపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. వీరికి కాంగ్రెస్, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వం నశించాలంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ ఎస్సై ప్రేమ్‌కుమార్ అక్కడికి చేరుకుని బలవంతంగా రాస్తారోకోను విరమింప చేశారు. ఆందోళనలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లారపు చిన్నరాజం, సముద్రాల మురళీ, నక్క కృష్ణ, టీపీసీసీ కార్యదర్శి ఎం.సూరిబాబు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అఫ్జల్, పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి గెల్లి జయరాం, సీపీఐ పట్టణ కార్యదర్శి మంతెన మల్లేష్, జిల్లా సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య, పట్టణ సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు పుల్లూరి మల్లయ్య, ఐలయ్య తదితరులున్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్, విపక్ష పార్టీల నాయకులు

మందకృష్ణ అరెస్టు హేయం

కాసిపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్టు హేయమని సీపీఐ మండల కార్యదర్శి కల్వల లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యుడు దాగం మల్లేష్ పేర్కొన్నారు. సోమగూడెంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ప్రకటించిన ప్రభుత్వ హామీ మాటలుగానే మిగిలిందన్నారు. మంద కృష్ణపై అక్రమ కేసులు సరికాదన్నారు. శాంతియుత దీక్ష చేపడుతుండగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు.

ఐఎస్ఎల్ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీపీ

బెల్లంపల్లిరూరల్: మండలంలోని చంద్రవెల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఎంపీపీ సుభాష్‌రావు శనివారం చెక్కులు అందజేశారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఈ సందర్భంగా ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మెర వాణి, ఎంపీడీవో వెంకటేష్, టీఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, అశోక్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, తదితరులున్నారు.

'రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం సిగ్గుచేటు'

తాండూర్: బీజేపీ నాయకులు బెల్లంపల్లిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటని, అది వారి అవివేకానికి నిదర్శనమని బ్లాక్ కాంగ్రెస్ బెల్లంపల్లి మాజీ అధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ బిల్లును రాహుల్ గాంధీ వ్యతిరేకించలేదని, బిల్లులో సవరణలు చేయాలని సూచించారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన రాహిత్యంతో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. మున్ముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే ధీటుగా సమాధానం ఇస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ సూరం దామోదర రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పేరం శ్రీనివాస్, సుందిల్ల భూమయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ సుభాష్, నాయకులు శేఖ్ అహ్మద్, వెంకాగౌడ్, శ్రీనివాస్, లక్ష్మణ్, స్వామి, తదితరులున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మానిటరింగ్ బృందం తనిఖీ

కాసిపేట: మండలంలోని దేవాపూర్ జిల్లా పరిషత్, కాసిపేట, దేవాపూర్ ప్రాథమిక, కస్తూరిబా పాఠశాలలను మానిటరింగ్ టీం రాష్ట్ర పరిశీలకులు కర్ర రమేశ్, శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. త్రీఆర్స్ నిరంతర సమగ్ర మూల్యంకనం, ఫార్మటివ్ పరీక్షలు, సంగ్రహణ పరీక్షల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులను చదవడం, రాయడం, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధన పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరివెంట ఎంఈవో దామోదర్, కేజీబీవీ ప్రత్యేకాధికారి సరిత, దేవాపూర్ ఇన్‌చార్జి హెచ్ఎం కరుణకర్‌రెడ్డి తదితరులున్నారు.



విద్యార్థులను ప్రశ్నిస్తున్న పరిశీలకుడు

ఇంటర్వ్యూ

ఉత్తీర్ణత శాతం పెంచుతాం

అంశం : పదో తరగతి వార్షిక పరీక్షలు- సన్నద్ధత

ఆర్.మోహన్, ఎంఈవో, బెల్లంపల్లి



బెల్లంపల్లి: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ మోహన్ తెలుపుతున్నారు. పరీక్షలకు విద్యార్థుల సమాయత్తం, తీసుకుంటున్న అంశాలపై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: 'పది' వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారా.?

ఎంఈవో: వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నాం. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించాం. చదువులో వెనకబడిన విద్యార్థులపై నిఘా పెట్టి మెరుగైన బోధన చేయిస్తున్నాం.

సాక్షి: వందశాతం ఉత్తీర్ణత సాధిస్తారా.?

ఎంఈవో: ముందస్తుగా గతంలో కన్నా మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి పాఠశాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులకు కర్తవ్యాన్ని బోధిస్తున్నాం. వందశాతం ఫలితాలు సాధించాలనే పట్టుదలతో ఉన్నాం,

సాక్షి: ఫలితాలు సాధించని పాఠశాలలు ఉన్నాయి కదా.?

ఎంఈవో: వాస్తవమే. గతేడాది కొన్ని పాఠశాలలు ఫలితాలలో బాగా వెనుకబడ్డాయి. ప్రస్తుతం ఆ పాఠశాలలను అప్రమత్తం చేస్తున్నాం. ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా అదనపు తరగతులు నిర్వహిస్తున్నాం. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేస్తున్నాం.

సాక్షి
ఆదివారం | జనవరి | 7 | 2018

విదేశంలో ఉన్నా స్వదేశంపై మమకారం.. ఉన్న ఊరిపై ప్రేమానురాగం.. సేవ చేయాలనే సంకల్పం.. ఇవన్నీ సమాజమంతా తన కుటుంబమేనని ముందుకు నడిపించాయి.. విదేశాల్లో ఉంటూ కన్న ఊరిపై మమకారంతో ఉన్నంతలో సేవ చేద్దామనే ఆలోచనలకు ప్రాణం పోశాయి.. కొందరు ఫౌండేషన్లు ఏర్పాటు చేయగా మరికొందరు కుటుంబ సభ్యుల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏదైతేనేం వారి సంకల్పం పేదల మోముల్లో కాంతులు నింపుతోంది.. విద్యా కుసుమాలను వికసింపజేస్తోంది.. స్వగ్రామాన్ని అభివృద్ధి దిశగా నిడిపిస్తోంది.. ఈ నెల 9న ప్రవాస భారతీయ దినోత్సవం సందర్భంగా మాతృభూమికి సేవ చేస్తున్న ఎన్‌ఆర్‌ఐలపై ప్రత్యేక కథనం..

మాతృభూమిపై మమకారం..



• ఫౌండేషన్ల ద్వారా సేవలు.. • ఆదర్శంగా నిలుస్తున్న ఎన్నారైలు • 9న ప్రవాస భారతీయ దినోత్సవం

పేద విద్యార్థులకు 'దిక్సూచి'



ప్రొజెక్టర్ అందజేస్తున్న రంజిత్‌కుమార్, ఫౌండేషన్ సభ్యులు

జన్నారం(ఖానాపూర్): జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన భూముల రాంచందర్, శ్యామల దంపతుల కుమారుడు రంజిత్‌కుమార్. కిష్టాపూర్‌లోనే ప్రాథమిక విద్యను అభ్యసించి, జన్నారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్నారు. డిగ్రీ విద్యను పూర్తి చేసిన అనంతరం ఏడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని వాషింగ్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. అయితే తాను పుట్టిగ గడ్డకు ఏదైనా చేయాలనే సంకల్పంతో 2015 జనవరి 15న స్నేహితుల సహాయంతో 'దిక్సూచి ఫౌండేషన్' ఏర్పాటు చేశారు. ఇందులో తన స్నేహితులు నర్సింహులు, మారుతిరాజ్, జక్కు రమేశ్, వేణుగోపాల్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

ల్యాప్‌ట్యాప్, ప్రొజెక్టర్లు అందజేత..

ఫౌండేషన్ ప్రారంభించిన అనంతరం మొదటగా కిష్టాపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ప్రొజెక్టర్‌ను అందజేశారు. కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్, సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన పరికరాలు, రూ.30వేల విలువైన పుస్తకాలతో లైబ్రరీని ప్రారంభించారు. కలమడుగు ఉన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్, ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాలకు ల్యాప్‌టాప్, ప్రొజెక్టర్‌తో పాటు రెండు గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. చింతగూడ ఉన్నత పాఠశాలకు ప్రొజెక్టర్, రోటిగూడ గీతనగర్ పాఠశాలకు ల్యాప్‌టాప్‌తో పాటు లైబ్రరీ ఏర్పాటు చేశారు. రోటిగూడ హైస్కూల్‌కు లైబ్రరీ, పొన్కల్ ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్, లైబ్రరీ పుస్తకాలతో పాటు టూత్‌బ్రష్‌లు, పేస్టులను అందజేశారు.

ఉపాధ్యాయులకు శిక్షణ..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్ల బోధన చేయాలనే ఉద్దేశంతో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ ఇప్పించారు. అమెరికా నుంచి నేరుగా ప్రొజెక్టర్ సహాయంతో అక్కడి వారితో ఇంగ్లిష్‌లో శిక్షణ ఇప్పించాడు. ప్రతీవారం వారికి భాషపై ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. జన్నారంకు చెందిన కేపీ నర్సింహులు, మారుతిరాజ్, రమేశ్, రజాక్, వేణుగోపాల్, తదితరుల సహాయంతో ఆయన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు సహకరించాలనే..



మా మండల పరిధిలోని విద్యార్థులకు సహకరించాలనే ఉద్దేశంతో 1989–90 బ్యాచ్‌కు చెందిన నా స్నేహితులతో కలిసి దిక్సూచి ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నాను. మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాను. – రంజిత్‌కుమార్, అమెరికా

ఏటా స్టడీ మెటీరియల్ అందజేత



ఆదిత్య తండ్రి సిద్ధిరాం, ఎంఈవో మోహన్‌రావు చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

కుంటాల(ముథోల్): కుంటాలకు చెందిన మానాజిగారి సిద్ధిరాం, సునిత దంపతుల పెద్ద కుమారుడు ఆదిత్య. కాలిఫోర్నియాలోని షాండియాగో పట్టణంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ప్రతీ సంవత్సరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని పాఠశాల విద్యార్థులకు బ్యాగ్‌తో పాటు పెన్నులు, పలకలు, పాఠ్యపుస్తకాలను అందజేసి మానవత్వం చాటుతున్నాడు. ఉన్నత చదువుల కోసం కాలిఫోర్నియాకు వచ్చిన మిత్రులను చేరదీసి వసతి, విద్య నిధికోసం కృషి చేస్తున్నాడు.

ఆనందంగా ఉంది



కుటుంబ సభ్యులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సహజమే. నేను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉండేది. ప్రస్తుతం నేను కాలిఫోర్నియాలో ఉండడంతో నాపుట్టిన రోజు సందర్భంగా మానాన్న చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తూ చేయూతనిస్తున్నా.

– మానాజీగారి ఆదిత్య, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, షాండియాగో

పత్రికల్లో కథనాలకు స్పందించి..



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న శ్రావణ్‌తెడ్ల

కుంటాల(ముథోల్): కుంటాల మండలం పెంచ్‌కల్‌పాడ్ గ్రామస్తులు గతేడాది నుంచి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపడం లేదు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వలంటీర్లను నియమించి చక్కగా బోధించడంతో వివిధ పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు నల్గొండ జిల్లా భువనగిరి గ్రామానికి చెందిన తెడ్ల శ్రావణ్ స్పందించారు. ప్రస్తుతం ఆయన యూఎస్‌ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. పెంచ్‌కల్‌పాడ్ పాఠశాలకు 5 ట్యాబ్‌లు, మూడు ల్యాప్‌టాప్స్, ఒక ప్రొజెక్టర్‌తో పాటు అవుట్‌డోర్, ఇన్‌డోర్స్‌కు సంబంధించిన ఆట వస్తువులను అందించి స్ఫూర్తినిచ్చారు. పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న రాజశ్రీని దత్తత తీసుకుని ఆమె చదువుకు అవసరమయ్యే విద్యా నిధిని ఆయనే భరిస్తున్నారు. గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్ సూచన మేరకు ఆయన పాఠశాలను సందర్శించి ఈ కార్యక్రమాలను నేటికీ చేపడుతున్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తా..



నేను చదువుకున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుండేవి. వివిధ పత్రికల్లో పెంచ్‌కల్‌పాడ్ పాఠశాల గురించి వచ్చిన కథనాలు, గ్రామస్తుల ఐక్యత నన్ను స్పందించేలా చేశాయి. పెంచ్‌కల్‌పాడ్ గ్రామస్తులు 82 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం గర్వించదగ్గ విషయం. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన సామగ్రిని సరఫరా చేయడంతో పాటు ప్రతిభ గల విద్యార్థి రాజశ్రీని దత్తత తీసుకుని ఆమెకు సహయసహాకారాలు అందిస్తున్న. – తెడ్ల శ్రావణ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

పాఠశాలకు ఎన్‌ఆర్‌ఐల సేవలు



న్యూయార్క్‌లో కుటుంబంతో పోటు రాజేశ్వర్‌రెడ్డి

చెన్నూర్‌రూరల్: చెన్నూర్ మండలం సుందరసాల గ్రామానికి చెందిన పోటు ప్రతాప్‌రెడ్డి, దేవేంద్ర దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు రాజేశ్వర్, చిన్న కుమారుడు శశికాంత్. వీరు స్వగ్రామంలో విద్యాభ్యాసం చేసి యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. రాజేశ్వర్‌రెడ్డి భార్య కిర్తీ ప్రియ, శశికాంత్‌రెడ్డి భార్య శ్రుతి అక్కడే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. రాజేశ్వర్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి దుగ్నెపల్లి, కొమ్మెర గ్రామాల్లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో చదువుకున్నారు. పాఠశాలలపై ఉన్న మమకారంతో రాజేశ్వర్‌రెడ్డి తన స్వంత డబ్బులు రూ.15 వేలతో కొమ్మెర పాఠశాలకు గేటును ఏర్పాటు చేయిస్తున్నారు. ఏటా పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.1016 చొప్పున అందజేస్తున్నారు. శశికాంత్‌రెడ్డి దుగ్నెపల్లి పాఠశాలలో పదోతరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు రూ.1016 చొప్పున అందజేస్తున్నారు. ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.517 అందజేస్తున్నారు. కొమ్మెర పాఠశాల అభివృద్ధికి ఇటీవల రాజేశ్వర్‌రెడ్డి రూ.10వేలను పాఠశాల హెచ్‌ఎం గంగాసింగ్‌కు అందజేశారు. పదేళ్లుగా జైపూర్ మండలం వెలిశాల మల్లిఖార్జున స్వామి ఆలయంలో తమ స్వంత ఖర్చులతో అన్నదమ్ములిద్దరూ మహాశివరాత్రి రోజున కల్యాణ మహోత్సవాన్ని జరిపిస్తున్నారు. భవిష్యత్‌లో సైతం స్వగ్రామానికి, తాము చదివిన పాఠశాలకు ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందజేస్తామని రాజేశ్వర్‌రెడ్డి, శశికాంత్ రెడ్డి పేర్కొంటున్నారు.



కొమ్మెర విద్యార్థినికి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం



కుటుంబంతో శశికాంత్‌రెడ్డి

'వేకువ' ద్వారా కార్యక్రమాలు

కాగజ్‌నగర్‌టౌన్: 2015 ఏప్రిల్ 1న 'వేకువ' ఫౌండేషన్ స్థాపించి వివిధ దేశాల్లోని ఎన్‌ఆర్‌ఐలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు ప్రతి సంవత్సరం అందిస్తున్నారు. ముగ్గరితో మొదలైన వేకువ ఫౌండేషన్ అంచలంచెలుగా ఎదిగి యూఏఈ, ఇతర దేశాల్లో ఉన్న వందమందికి పైగా సభ్యులతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రామలు నిర్వహిస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అవధూత శ్రీనివాస్



నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న ప్రతినిధి(ఫైల్)

యూఏఈలోని ఖతార్ గ్యాస్ కంపెనీలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా నోటు పుస్తకాలను అందిస్తున్నారు. లక్ష రూపాయలతో ఆరువేలకు పైగా నోట్‌బుక్‌లు, తదితర సామగ్రిని పేద విద్యార్థులకు అందిస్తున్నారు. నియోజకవర్గంలోని 22 ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రేరణ ప్రాజెక్టు ద్వారా మనోవికాస నిపుణులను నియమించి విద్యార్థులకు మానవ విలువలు తదితర అంశాల్లో తరగతులు నిర్వహించడం జరుగుతుంది.

పుట్టిన ఊరికి సేవ చేయడం సంతోషంగా ఉంది..



నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివాను. అప్పుడు ప్రభుత్వ పాఠశాలలో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందుల మధ్య కష్టపడి చదివాను. ఉపాధి కోసం గల్ఫ్‌కు వచ్చే యువత ఇబ్బందులకు గురికాకుండా సహాయపడుతున్నాం. మందమర్రికి చెందిన కొన్న రాజేశ్వర్, మంచిర్యాలకు చెందిన గద్వాల రాజేశం, నిర్మల్‌కు చెందిన మదుసూధన్,చెన్నూర్‌కు చెందిన చంద్రమోహన్ ఎన్‌ఆర్‌ఐలు నిధులు కేటాయించి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు.

– అవధూత గణేశ్‌కుమార్, ఖతర్



విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందిస్తున్న వినయ్‌బాబు తండ్రి నవీన్‌బాబు

సేవలోనే 'వినయ'ం

- డల్లాస్‌లో ఉంటూ సామాజిక సేవ
- పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల పట్టణానికి చెందిన గోవిందం నవీన్‌బాబు– కరుణశ్రీ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడైన వినయ్‌బాబు అమెరికా టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో నాలుగేళ్లుగా ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు. తండ్రి నవీన్‌బాబు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో అచ్చలాపూర్‌లో ఎక్కువ కాలం ఉండాల్సి వచ్చింది. అక్కడ ప్రభుత్వ పాఠశాలలోనే వినయ్‌బాబు తండ్రి శిక్షణలో పాఠాలు నేర్చుకుంటూ పదోతరగతి పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌కు తర్వాతపై చదువుల నిమిత్తం డల్లాస్ వెళ్లి ఎంఎస్సీ పూర్తి చేశారు. చదువు పూర్తయిన తర్వాత సైబర్ ఇంజినీరింగ్‌లో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలన్న తపనతో తండ్రి నవీన్‌బాబుతో చర్చించారు. మూడేళ్ల క్రితం అచ్చలాపూర్, నీల్వాయి జెడ్పీ పాఠశాల, రేచినీ ప్రభుత్వ పాఠశాలల్లోని 160 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందించారు. బాసర ట్రిపుల్ ఐటీలో చదువుతున్న అచ్చలాపూర్‌కు చెందిన స్రవంతికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మంచిర్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు వారి వారి పుట్టిన రోజున ఒక పుస్తకం, పెన్ను అందజేస్తున్నారు. అదే పాఠశాలలో లైబ్రరీ కోసం రూ.4వేలు విలువ చేసే పుస్తకాలు అందజేశారు. పదోతరగతిలో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు రూ.516 చొప్పున ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహిస్తున్నారు. వైష్ణవ సంఘంలో చనిపోయిన వారికి పలువురికి 25 కిలోల బియ్యం, ఇతర సామగ్రి అందించారు.

ఉన్నంతలో సహాయం చేయాలనే



మనం సంపాదించిన దాంట్లో ఉన్నంతలో సహాయం చేయాలనే ఆలోచనకు వచ్చాం. నా తల్లిదండ్రులు నవీన్‌బాబు, కరుణశ్రీ సూచనలు స్వీకరిస్తూ సర్కారు బడిలోని విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లు అందించడం సంతోషంగా ఉంది. ఇక ముందు కూడా ఏదో విధంగా విద్యార్థులు, ఇతరులకు సహాయం చేస్తునే ఉంటాను.

– వినయ్‌బాబు, డల్లాస్

